జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 07 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 91 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ప్రథమ - 16:40:04 వరకు నక్షత్రంజ్యేష్ఠ - 19:09:15 వరకు కరణంకౌలవ - 16:40:04 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 06:18:08 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

**మలేషియా ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,జూన్6(ప్రజాజ్యోతి): తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల పరిస్థితులు ఉన్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మలేషియా కంపెనీలు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేలా ముందుకు రావాలని సూచించారు. ప్రపంచ స్థాయి 'సెమీ కండక్టర్

మిగతా1 2లో..

## సత్వరంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

**అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క**

హైదరాబాద్,జూన్6(ప్రజాజ్యోతి): మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. 8 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. పంచాయతీరాజ్,

మిగతా 2లో..



## ఇంధన దిగుమతులపై సమాలోచనలు

### పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యం

### ఆర్థిక సలహా మండలితో ప్రధాని భేటీ

### దేశ ఆర్థిక వృద్ధి బలోపేతంపై చర్చ

న్యూఢిల్లీ,జూన్6(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీకి అధ్యక్షత వహించారు. శనివారం పీఎం-ఆర్థిక సలహా మండలితో సమావేశయ్యారు. యుద్ధం ముగింపుపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో యుద్ధ ప్రభావాన్ని తగ్గించే చర్యలపై చర్చించినట్లు సమాచారం. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడం, బయటి నుంచి వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంచడం, వ్యాపారాలకు మరింత అనువైన వాతావరణాన్ని కల్పించేలా సంస్కరణలు వేగవంతం చేయడం వంటి అంశాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతో సమావేశమయ్యారు. మన దేశ ఆర్థిక వృద్ధిని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన వ్యూహాలు, చర్యలు గురించి చర్చించారు. సామాన్య ప్రజల జీవన సౌలభ్యం, వ్యాపార నిర్వహణ సౌలభ్యాలను మెరుగుపరచడమే

మిగతా 2లో..

## బొల్లాకు 14 రోజుల రిమాండ్

### చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు

హైదరాబాద్,జూన్6(ప్రజాజ్యోతి): గండిపేట భూకబ్జా కేసులో అరెస్టైన వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఉప్పరపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఆయనను చంచల్‌గూడా జైలుకు తరలించారు. ఈ కేసు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా, భూకబ్జా కేసులో

మిగతా 12లో..

## అష్టదరిద్రులు అడ్డంపడ్డా
# అభివృద్ధి ఆగదు



- ఎవరెంత ఏడ్చినా.. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మిస్తాం
- వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం
- రైతులకు వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం అంటూ నాడు ప్రచారం
- ధాన్యం కొనకుంటే ప్రధాని మోడీ సంగతి తేలుస్తాం
- అభివృద్ధి నిరోధకంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్ శంకుస్థాపనలో సీఎం రేవంత్

రంగారెడ్డి,జూన్6(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే

మిగతా 12లో..

### వైట్ కాలర్ జాబ్స్‌కు బ్లూకలర్ జాబ్స్
# ప్రత్యామ్నాయం

### పరిస్థితులకు అనుగుణంగా యువత్ స్కిల్ అలవర్చుకోవాలి

### జలవనరులను కాపాడేందుకే హైడ్రా ఏర్పాటు

### డ్రగ్స్ నివారణకు ఈగిల్ ఫోర్టస్ ఏర్పాటు చేశాం

### హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్6(ప్రజాజ్యోతి): ఉపాధి విషయంలో.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయా రంగాల్లో స్కిల్స్ పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఏఐ కారణంగా వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారు. వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం బ్లూ కాలర్ జాబ్స్. యువతరం వాటిపై దృష్టి సారించాలి. అందుకు అవసరమైన స్కిల్స్ పెంచుకోవాలని సీఎం తెలిపారు.
జలవనరుల కబ్జాను అడ్డుకునేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నేడు ఎవరైనా చెరువులు, కుంటల వంటివాటి జోలికి వెళ్లాలంటే భయపడుతున్నారని చెప్పారు. బెంగళూరులో ఓ సదస్సులో పాల్గొన్న సీఎం.. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై మాట్లాడారు. ధనికులు విలాస భవనాలు,

మిగతా 12లో..



# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

- ఇదే తమ మొదటి డిమాండ్.. కొనసాగిస్తాం కూడా
- ప్రవేశ పరీక్షల అవతవకలకు బాధ్య వహించాల్సిందే
- కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే
- జంతర్ మంతర్ వద్ద ధర్నా.. పాల్గొన్న వాంగ్‌చుక్

న్యూఢిల్లీ,జూన్6(ప్రజాజ్యోతి): నీట్ తదితర ప్రవేశ పరీక్షలు, రిక్రూట్మెంట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను పరిష్కరించేందుకు ప్రస్తుత విద్యా వ్యవస్థను సంస్కరించాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ శనివారంనాడు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ నిరసనలకు నాయకత్వం వహించగా, ప్రముఖ విద్యావేత్త, యాక్టివిస్ట్ సోనమ్ వాంగ్‌చుక్, పార్టీ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది సుదీర్ఘ పోరాటమని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ ఆరంభం మాత్రమేనని సీజేపీ స్పష్టం చేసింది. సీజేపీ మద్దతుదారులను ఉద్దేశించి అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్

మిగతా 2లో..

## నీట్ రీ ఎగ్జామ్ పేపర్ లీక్ పుకార్లు

- దుష్ప్రచారాలపై మండిపడ్డ ఎన్‌టిఎ
- కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

న్యూఢిల్లీ,జూన్6(ప్రజాజ్యోతి): నీట్ - యూజీ రీ-ఎగ్జామ్ పేపర్ సైతం లీక్ అయిందంటూ వస్తోన్న ఆరోపణల్ని ఎన్‌టీఏ ఖండించింది. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ఈ దుష్ప్రచారం అవాస్తవం, మోసపూరితమని పేర్కొంది. తప్పుడు ప్రచారం వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టింది. విద్యార్థులు, తల్లిదండ్రులను తప్పుదారి పట్టించే లక్ష్యంతోనే ప్రశ్నపత్రం లీక్, అడ్వాన్స్ యాక్సెస్ లేదా విక్రయం జరిగిందంటూ కొందరు దుష్ప్రచారం చేస్తున్నట్లు

మిగతా 2లో..

## దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన బిజెపి

- కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో దేశ సంపద
- దిగజారుతున్న పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు
- కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా 9న సిపిఎం దేశవ్యాప్త నిరసనలు

రాజమహేంద్రవరం,జూన్6(ప్రజాజ్యోతి): దేశ ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన పేపర్ లీకేజీలు, ప్రజారంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కులపై దాడులకు వ్యతిరేకంగా జూన్ 9న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను

మిగతా 12లో..

## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- ఇరాన్ డ్రోన్లను కూల్చిన అమెరికా సైన్యం
- హోర్ముజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్తతలు

టెహ్రాన్,జూన్6(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ ముసురుతున్నాయి. హోర్ముజ్ జలసంధి లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేసింది. దీనికి ప్రతీకారంగా, ఇరాన్ తీరప్రాంతంలోని నిఘా రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులకు దిగింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు ఇరాన్ డ్రోన్ల వల్ల తక్షణ ముప్పు పొంచి ఉందని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. ఆత్మరక్షణ చర్యల్లో భాగంగానే జలసంధిలోని

మిగతా 2లో..



## సింగరేణిలో 26.51లక్షల టన్నుల బొగ్గు నిల్వలు

### సగటున 50 లక్షల టన్నులు ఉండాల్సింది

### కొన్ని ప్రాజెక్టుల్లో పనులు ఆగిపోవడంతో తగ్గిన ఉత్పత్తి

### బొగ్గు నిల్వలపై సింగరేణి సంస్థ వివరణ

హైదరాబాద్,జూన్6(ప్రజాజ్యోతి): తెలంగాణకు చెందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రస్తుతం బొగ్గు నిల్వలు, టెండర్ విధానాలు, ఆరోపణలపై వివరణ ఇచ్చింది. ప్రస్తుతం 26.51 లక్షల టన్నుల బొగ్గు మాత్రమే అందుబాటులో ఉందని సంస్థ తెలిపింది. గత 10 సంవత్సరాల్లో ఇదే అత్యల్ప స్థాయి స్టాక్‌గా నమోదు అయినట్లు స్పష్టం చేసింది. 2014-2024 మధ్య సగటు బొగ్గు నిల్వలు సుమారు 50 లక్షల టన్నులుగా ఉన్నాయని, అయితే ప్రస్తుత తగ్గుదల అసాధారణం కాదని.. ఇది సాధారణ ఉత్పత్తి, రవాణా పక్రియలో భాగమేనని సంస్థ తెలిపింది. వర్షాకాలంలో థర్మల్ విద్యుత్ అవసరాల కోసం కనీసం 30 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు అవసరమని కూడా వివరించింది. ఓవర్ బర్డెన్ పనులకు టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేసినట్లు సింగరేణి స్పష్టం చేసింది. సైట్‌ను ప్రత్యక్షంగా పరిశీలించకుండా

మిగతా 2లో..

## రెండున్నరేళ్లుగా తట్టెడు మట్టి తీయలేదు

### ఇప్పుడేమో హడావిడి చేస్తే ఎలా నమ్మాలి

### సీఎం తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



మహబూబ్‌నగర్,జూన్6(ప్రజాజ్యోతి): రెండున్నరేళ్లయినా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో తట్టటెడు మట్టి తీయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి విమర్శించారు. ఇప్పుడు పూర్తి చేస్తామని అంటే ఎలా నమ్ముతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేస్తానని అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం కదిలిందని అన్నారు. ఇప్పుడు అకస్మా?త్తుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్‌కు ప్రేమ పుట్టిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్

మిగతా 2లో..

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

– రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు





**మంచిర్యాల, 6, జూన్ (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి – సరోజ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి మంత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి – సరోజ దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయకపు వినయ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ, అంబటి శంకర్, సుశీల్ కుమార్, చింతల శ్రీనివాస్, చింతల లక్ష్మణ్, లింగంపల్లి మహేష్, చెన్నూర్ రాజేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, చెన్న వెంకటేశ్వర్, సలీం, కరీం, సుల్తాన్, వహీద్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు.

## మంచిర్యాల-హైదరాబాద్ జాతీయ రహదారి నిర్మాణానికి వినతి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన
బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



**మంచిర్యాల, 6, జూన్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల–హైదరాబాద్ మధ్య నూతన జాతీయ రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి వినతిపత్రం సమర్పించారు. శనివారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రిని కలిసి మంచిర్యాల––హైదరాబాద్ మధ్య ప్రస్తుతం ఉన్న రాజీవ్ రహదారిపై వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నాగ్‌పూర్––హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవేను చంద్రపూర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, సిద్దిపేట మీదుగా హైదరాబాద్ వరకు విస్తరించే అవకాశాలను పరిశీలించాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖకు సిఫారసు చేయాలని మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. మంచిర్యాల––హైదరాబాద్ మధ్య ప్రత్యేక జాతీయ రహదారి నిర్మాణం చేపడితే ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రాజీవ్ రహదారిపై ప్రస్తుతం నెలకొన్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఈ రహదారి ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, సంబంధిత శాఖల దృష్టికి అంశాన్ని తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు.

## తమిళనాడు విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాపై సింగరేణి ఉన్నతస్థాయి చర్చలు



**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి) :** తమిళనాడులోని ప్రధాన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా అంశాలపై సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఉన్నతాధికారులు, తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీఎన్‌పీజీసీఎల్) ప్రతినిధులతో శనివారం చెన్నైలో కీలక సమావేశంను నిర్వహించారు. సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) ఒ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాధవ్, ఐఆర్‌టీఎస్, టీఎన్‌పీజీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ గోవింద్ రావు, ఐఏఎస్‌తో పాటు సంస్థ డైరెక్టర్లు, నార్త్ చెన్నై థర్మల్ పవర్ ప్లాంట్, ఉదంగుడి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన ఇంజనీర్లు, ప్లాంట్ హెడ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నార్త్ చెన్నై, ఉదంగుడి థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా, భవిష్యత్ అవసరాలు, రవాణా ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం టీఎన్‌పీజీసీఎల్‌తో సింగరేణి సంస్థకు సంవత్సరానికి సుమారు 50 లక్షల టన్నుల బొగ్గు సరఫరా కోసం ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ (ఎఫ్ఎస్ఏ) అమలులో ఉందని అధికారులు వివరించారు. ఇందులో ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి 17.5 లక్షల టన్నుల బొగ్గు సరఫరాకు సంబంధించిన స్వాపింగ్ ఒప్పందం కూడా భాగంగా ఉందని తెలిపారు. సింగరేణి గనుల నుంచి సరఫరా అవుతున్న అధిక కేలరీ విలువ (హై జీసీవీ) కలిగిన బొగ్గు నార్త్ చెన్నై, ఉదంగుడి విద్యుత్ కేంద్రాల వాణిజ్య కార్యకలాపాల ప్రారంభానికి (సీఓడీ) ఎంతో దోహదపడిందని టీఎన్‌పీజీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ గోవింద్ రావు ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహా సహకారం కొనసాగించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒడిశాలోని నైనీ గని నుంచి బొగ్గు సరఫరాను వీలైనంత త్వరగా ప్రారంభించాలని టీఎన్‌పీజీసీఎల్ ప్రతినిధులు కోరారు. దీనిపై స్పందించిన బి. వెంకన్న జాధవ్, బొగ్గు రవాణా కాంట్రాక్టు ఖరారు ప్రక్రియ తుది దశలో ఉందని, అవసరమైన ఏర్పాట్లు పూర్తవుతున్నాయని తెలిపారు. త్వరలోనే నైనీ గని నుంచి బొగ్గు సరఫరా ప్రారంభించేందుకు సింగరేణి సంస్థ చర్యలు వేగవంతం చేస్తోందని వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా సింగరేణి––టీఎన్‌పీజీసీఎల్ మధ్య బొగ్గు సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు తమిళనాడు విద్యుత్ ఉత్పత్తి అవసరాలకు సింగరేణి సంస్థ కీలక భాగస్వామిగా కొనసాగనున్నట్లు స్పష్టమైంది.



# భైంసా అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

– ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి – జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 6, (ప్రజాజ్యోతి) :** భైంసా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం భైంసా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపాలిటీ అభివృద్ధి సమీక్ష సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్ర మాల అమలులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో వరదల నివారణ చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, మొక్కల నాటకం, ఎస్ఐఆర్ ప్రక్రియ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందిం చేందుకు త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

**అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలి – ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ :** మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా కౌన్సిలర్లు చొరవ చూపాలని కోరారు. సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించాలని పేర్కొన్నారు.

**సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు – జిల్లా ఎస్పీ జానకి షర్మిల :** ప్రజలంతా సామరస్య వాతావరణంలో కలిసి మెలిసి జీవించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా కల్లోలాలు సృష్టించే విధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య ఘనంగా బిఆర్ఎస్ ఇంచార్జ్

# జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు

ఆలయంలో ప్రత్యేక పూజలు తెలంగాణ చౌక్లో బానా సంచాల మధ్య కేక్ కట్ చేత







**ఖానాపూర్ జూన్ 6 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య అత్యంత వైభవంగా శనివారం జరిగింది.

ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు, ముందుగా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తెలంగాణ తల్లి చౌక్ లో విగ్రహం వద్ద వానసంచాలు పెల్చి కేక్ కట్ చేసిజన్మదిన వేడుకలు కేరింతల మధ్య జరిపారు జాన్సన్ నాయక్ క్యాంపు కార్యాలయంలో అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు ప్రజల పక్షాన నిరంతరం సేవలందించే నాయకుడిగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హుస్సేన్ కౌన్సిలర్ తోడసం ఇందిరా మాజీ మార్కెట్ చైర్మన్ సకరం శ్రీనివాస్ నాయకులు మాజీ జెడ్పిటిసి పార్టీ సమన్వయకర్త రాథోడ్ రాము నాయక్ మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ వాల్ సింగ్ కారింగుల సుమన్ శనిగారపు శ్రవణ్ పార్శ్వపు శ్రీనివాస్ పట్టణ పార్టీఅధ్యక్షుడు గౌరీకర్ రాజు బండారి కిషోర్ తోట సుమిత్ మనోజ్ అజయ్ బాబు సుద్దాల మహిపాల్ సావిర్భాష జహీర్ ని సార్ తో పాటు పలువురు అభిమానులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధితో పాటు

# ప్రజా సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు

– కాంగ్రెస్ పార్టీ నాయకులు – ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమానికి ముగింపు

– 41 రోజుల పాటు మంచిర్యాలలో, 37 రోజుల పాటు లక్షెట్టిపేటలో సేవలు







**మంచిర్యాల, 6, జూన్ (ప్రజాజ్యోతి) :** ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు కీ.శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని శనివారం అధికారికంగా ముగించారు. ఈ కార్యక్రమం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో కొనసాగింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్, మార్కెట్, ఐబీ చౌరస్తా, హమాలీవాడ, సీసీసీ కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ ప్రాంతాలతో పాటు లక్షెట్టిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కేంద్రాల ద్వారా వేసవి కాలమంతా ప్రజలకు ఉచితంగా అంబలి అందించారు. ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం ముగింపు సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య––మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 41 రోజుల పాటు, లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద 37 రోజుల పాటు అంబలి పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, దాతలు మరియు స్వచ్ఛంద సేవకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ

# గురుకుల డిగ్రీ కళాశాలలో చేరేందుకు ఇదే సదావకాశం

– కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ






**మంచిర్యాల, 6, జూన్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో వివిధ డిగ్రీ కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీలో చేరేందుకు ఇది సదావకాశమని ఆయన తెలిపారు . ప్రిన్సిపాల్ శనివారం మలడుతూ, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డు సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (ఎంఎస్‌డీఎస్), బీఎస్సీ (బీజెడ్‌సీ), బీఎస్సీ (ఎంజెడ్‌సీ), బీకాం (బిజినెస్ అనలిటిక్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఏ (హిస్టరీ––ఎకనామిక్స్––పాలిటికల్ సైన్స్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు పదో తరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమో, 2026 జనవరి తర్వాత పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ జిరాక్స్, ఇంటర్మీడియట్ టీసీతో పాటు ఇతర అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో కళాశాలకు నేరుగా హాజరై ప్రవేశం పొందవచ్చని సూచించారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ కోరారు.

## వాగ్దారిలో గ్రామసభ పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ సతీష్



**నేరడిగొండ జూన్ 06 ప్రజా జ్యోతి :** మండలంలోని వాగ్దారి గ్రామంలో సర్పంచ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన స్పెషల్ ఆఫీసర్ సతీష్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్యల పరిష్కారం, డ్రైనేజీల పూడికతీత పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. బడిఈడు పిల్లలందరినీ తప్పనిసరిగా బడికి పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, గ్రామంలో పచ్చదనం పెంచేందుకు మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పెషల్ ఆఫీసర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, గ్రామ పరిపాలన అధికారి ఆడెపు రాజారామ్, పంచాయతీ కార్యదర్శి నవీన్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద గూసాయి తాత విగ్రహం ఏర్పాటు కొరకు స్థలం కేటాయించాలని వినతి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 6, (ప్రజాజ్యోతి) :** బేడా బుడగ జంగం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూచడి శ్రీహరి రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి కి కలిసి పూల బొకే అందజేసి శాలువతో సత్కరించి, బేడా బుడగ జంగం కుల పెద్ద " గుసాయి తాత " విగ్రహా ఏర్పాటుకు స్థలం కేటాయించలని కో ఆప్షన్ మెంబర్ గాజుల రవి, బుధవార్ పేట్ కౌన్సిలర్ కత్తి నరేందర్, మాజీ కౌన్సిలర్ నల్లూరి పోశెట్టి తో కలిసి వినతిపత్రం బేడ బుడగ జంగం కుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం గంగాధర్, తెలంగాణ ధూంధాం కళాకారులు దరువు భోజన్న, మిరియాల గంగాధర్, టేకు శ్రీను, పందరి, ధర్మపురి,జీవన్, బలరాం, లక్ష్మణ్, టేకు గంగన్న, హనుమండ్లు, తిరుపతి, లచ్చారాం, ముత్యం, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



**నేరడిగొండ, జూన్ 06 (ప్రజాజ్యోతి) :** మండలంలోని లఖంపూర్ జీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం స్థానిక సర్పంచ్ సెడ్మకి సుజాత గంగాధర్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఈ సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా, విద్యా ప్రాధాన్యతను గుర్తిస్తూ.. బడి వయస్సు గల ప్రతి ఒక్క బిడ్డను ఖచ్చితంగా పాఠశాలలో చేర్పించి చదివించాలని, విద్యావంతులైన సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులంతా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెంగే పూజ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్, సీసీ చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు గోదావరి, శ్రీలత, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు బడిబాట కార్యక్రమాలపై అవగాహన కల్పించిన ఎంపిఓ గోవర్ధన్



**దిలావర్ పూర్, జూన్ 6, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలను పెంచడం, బడి మానేసిన లేదా బయటకు వెళ్లిన పిల్లలను తిరిగి తరగతి గదుల్లోకి తీసుకురావడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం బడిబాట కార్యక్రమం ప్రారంభించిందని ఎంపీ ఓ గోవర్ధన్ ఉపాధి హామీ పనులు చేస్తున్న వారికి తెలిపారు .ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లిన అధికారులు ఉపాధ్యాయులు కూలీలను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు ప్రభుత్వ బడిలో కల్పిస్తున్న వసతులు నాణ్యమైన విద్య పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే ద్విభాషా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, రాగి జావా వంటి ఉచిత ప్రయోజనాల గురించి అక్కడ ఉన్నవారికి తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు



గద్వాల జూన్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం,గ్రామ/వార్డు సభల నిర్వహణతో పాటు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)కార్యక్రమాల్లో అధికారులు పాల్గొననున్న నేపథ్యంలో ఈ నెల 8వ,తేదీ సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికాకుండా సహకరించాలని ఆయన కోరారు.అయితే వచ్చే వారంలోని సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డ్ సభలు

- పారిశుధ్యం, త్రాగునీరు, విపత్తు నిర్వహణ సహా పలు అంశాలపై ప్రజలకు అవగాహన

వనపర్తి, జూన్ 6 (ప్రజాజ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం వనపర్తి ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో 1, 2, 6, 7, 14, 22, 23, 24, 25, 33 వార్డులకు సంబంధించిన వార్డ్ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలిక ఆధ్వర్యంలో పలు వార్డు ప్రజలకు పలు ప్రజా ప్రయోజన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు–2026, "జల్ సంచయ్–జల్ భగీధారి" కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, డ్రైన్ల పూడికతీత, శుభ్రత, రుతుపవనాల సంసిద్ధత కార్యాచరణ ప్రణాళిక, త్రాగునీటి సరఫరా, నిర్వహణ, నీటి నిల్వల నివారణ, పారిశుధ్యం, రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ



(ఎస్ఐఆర్), అలాగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలు తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్, మేనేజర్, ఎస్ఐ, వార్డు కౌన్సిలర్లు, పోలీసు శాఖ, షీ టీమ్, అగ్నిమాపక శాఖ అధికారులు, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల్లో జాప్యం చేస్తే చర్యలు

వనపర్తి, జూన్ 6 (ప్రజాజ్యోతి):
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కాంటా చేయడంలో నిర్లక్ష్యం వహించి ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే కాంటా పూర్తి చేసి, బస్తాలను లారీల్లో తరలించేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన మిల్లులు లేదా గోదాములకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వారీగా ఇంకా ఎన్ని లారీలు అవసరమో ఆరా తీసిన కలెక్టర్, లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు అవసరమైన అన్ని వాహనాలను ఆదివారం నాటికి అందుబాటులో ఉంచాలని



సూచించారు. రానున్న పది రోజుల పాటు అధికారులకు సహకరించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. కావలసినన్ని లారీలు సమకూర్చకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాన్స్పోర్ట్ లారీల నిర్వహణ, అందుబాటుపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఆంజనేయులు, డీటీఓ సురేష్, లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ధరూర్ జూన్ 6(ప్రజా జ్యోతి):
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలో 2026-27 విద్యా సంవత్సరానికి నాలుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ తరగతుల నిర్వహణకు అనుమతి లభించినట్లు మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు తెలిపారు.ధరూర్,కోతులగిద్ద,నీలహళ్లి,ఉప్పేరు ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ తరగతులు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక ఇన్స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టును భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.సంబంధిత గ్రామ పంచాయతీల పరిధిలోని అర్హులైన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 8వ,తేదీలోగా మండల వనరుల కేంద్రం(ఎంఆర్సీ) కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 8వ,తేదీ చివరి తేదీగా నిర్ణయించినట్లు మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.



# నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూన్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నీట్ (యూజీ)–2026 పునఃపరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు







జరగకుండా పరీక్ష నిర్వహణలో గోప్యత,భద్రత,పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.శనివారం ఢిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) తెలంగాణ ఇన్చార్జి అభిషేక్ సింగ్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన పరీక్ష అని పేర్కొన్నారు.ప్రశ్న పత్రాల రవాణా,భద్రపరచడం, పరీక్షా కేంద్రాల నిర్వహణ,అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియ తదితర అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.95 లక్షల మంది అభ్యర్థులు 208 పరీక్షా కేంద్రాల్లో పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు,బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్,తాగునీరు,వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రబీ సీజన్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తిచేయాలని ప్రధాన కార్యదర్శి అధికారులకు సూచించారు.అలాగే ఈ నెల 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు బస్సుల పంపిణీ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో అన్ని జిల్లాల నుంచి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళా సంఘాల సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల కుట్టింపు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు.ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,జిల్లాలో నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.హైదరాబాద్లో జరిగే బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి వెళ్లే మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ స్కూటీలు,ఆటోలు,సైకిళ్లు కొనుగోలు చేసి గట్టు మండలంలోని మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు,డీఆర్డీఓ ముషాహిదా బేగం,ఏపీడీ శ్రీనివాస్,డీఎవో వీరప్ప,పౌరసరఫరాల శాఖ అధికారి స్వామికుమార్,నీట్ పరీక్ష సిటీ కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి

- ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పెంపు సాధ్యం
- ఓటరు జాబితా సవరణలో ప్రజలు భాగస్వాములు కావాలి
- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, జూన్ 6 (ప్రజాజ్యోతి):
జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి, అమ్మాయిలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరు మండలంలోని పిన్నంచెర్ల గ్రామ పంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, బాల్యవివాహాల నిర్మూలన, వర్షాకాలంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, వనమహోత్సవం, జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాభ్యాసం చేయించాలని సూచించారు. ముఖ్యంగా బాలికలకు బాల్యవివాహాలు చేయకుండా ఉన్నత




విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇటీవల మంచి ఫలితాలు సాధిస్తున్నందున వాటిపై విశ్వాసం ఉంచాలని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టిందని, ప్రజలు ఇందులో భాగస్వాములై అధికారులకు సహకరించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో గత ఐదేళ్లలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల కుటుంబ సభ్యుడు మరణించిన పక్షంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తు చేసుకుని రూ.20 వేల ఆర్థిక సాయం పొందవచ్చని వివరించారు. ఇంకుడు గుంతల ఏర్పాటు ద్వారా భూగర్భ జలాల మట్టం పెరిగి గ్రామాలకు తాగునీటి సమస్య తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ రఘునాథ్, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ స్థాయి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# "పాలమూరు పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమీ లేదు"

- సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై బీఆర్ఎస్ నేతల విమర్శలు
- ప్రాజెక్టుల పూర్తి గడువు చెప్పలేదన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్నగర్, జూన్ 5 ( ప్రజాజ్యోతి బ్యూరో ) :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల పాలమూరు పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమీ లేదని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ప్రజలు జిల్లాకు వరాలు కురిపిస్తారని ఆశించారని, కానీ నిలిచిపోయిన ప్రాజెక్టు పనులకు నిధులు ప్రకటించకుండా బీఆర్ఎస్పై విమర్శలు చేయడానికే సీఎం పరిమితమయ్యారని ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాలమూరు ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించలేదన్నారు. జూరాల పరిధిలో చెక్డ్యామ్ల కోసం ఏరియల్ సర్వే చేసినా తెలంగాణకు ప్రయోజనం ఏమి కలిగిందని ప్రశ్నించారు. బాణాకచర్ల అంశంపై కూడా సీఎం మాట్లాడలేదని విమర్శించారు. "కాలువలు, టన్నెల్లు, మోటార్లు, పంప్హౌస్లు, రిజర్వాయర్లు అన్నీ కేసీఆర్ ప్రభుత్వమే నిర్మించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం తట్టెడు మట్టి కూడా ఎత్తలేదు" అని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రాజెక్టులో రూ.33,500 కోట్ల పనులు తామే చేశామని, ఇప్పుడు పెండింగ్ బిల్లులు చెల్లించి తామే పనులు చేస్తున్నామని చెప్పడం సరికాదన్నారు. ప్రాజెక్టుల జాప్యానికి కాంగ్రెస్ పార్టీ వేసిన కేసులే కారణమని ఆరోపించిన శ్రీనివాస్ గౌడ్, న్యాయపరమైన చిక్కులను తొలగిస్తూ ప్రాజెక్టును తుది దశకు తీసుకెళ్లింది మాజీ సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. "పాదయాత్ర చేస్తామని ప్రకటించగానే ముఖ్యమంత్రి రెండున్నరేళ్ల తర్వాత ప్రాజెక్టులను సందర్శించారు" అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు యూరియా, విద్యుత్, పెన్షన్ హామీలు నెరవేర్చలేదని



ఆరోపిస్తూ, కాంగ్రెస్ పాలనపై ఏ వర్గం ప్రజలు కూడా సంతృప్తిగా లేరన్నారు. "వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు తగిన బుద్ధి చెబుతారు" అని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పాలమూరు ప్రాజెక్టులపై ప్రభుత్వం చలనం చూపకపోవడంతోనే బీఆర్ఎస్ పాదయాత్ర ప్రకటించిందన్నారు. "మేము పాదయాత్ర చేస్తామని చెప్పగానే సీఎం, మంత్రుల పర్యటనలు ప్రారంభమయ్యాయి" అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయకపోతే పాదయాత్ర తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ, సీఎం పర్యటన మొత్తం కేసీఆర్ను విమర్శించడానికే పరిమితమైందన్నారు. ప్రాజెక్టుల వారీగా ఎంత పని పూర్తైందో, మిగిలిన పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో ప్రకటించలేదని విమర్శించారు. కృష్ణా జలాల వినియోగం, పంట కొనుగోళ్లపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రామ్ మోహన్ రెడ్డి, అంజయ్య, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాల్య నాయక్, ఇంతియాజ్ ఇసాక్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రుతుపవనాల నేపథ్యంలో వరి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- జూన్ 9న మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జూన్ 6 (ప్రజాజ్యోతి):
మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి



ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వరి కొనుగోళ్లు, జూన్ 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులతో సమావేశమైన కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలో అందుబాటులో ఉన్న లారీలను పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాల నుంచి వడ్లు తరలింపునకు వినియోగించాలని ఆర్టీవోను ఆదేశించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు.

మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వనపర్తి జిల్లాలోని 15 మండలాల మహిళా సమాఖ్యలకు ఇప్పటికే 14 ఆర్టీసీ బస్సులు మంజూరయ్యాయని చెప్పారు. ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకువెళ్లే బస్సులు సాయంత్రం 4 గంటలలోపు పరేడ్ గ్రౌండ్కు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ పీడీ ఉమాదేవిని ఆదేశించారు. ప్రయాణమంతా మహిళలకు భోజనం, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో
ఉండేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్కుమార్, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, జిల్లా సహకార అధికారి బి. రాణి, సివిల్ సప్లైస్ మార్కెటింగ్ అధికారి ఆంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్తో వేగవంతమైన న్యాయం - వివాదాలకు శాశ్వత పరిష్కారం

- ప్రజలు లోక్ అదాలత్ను వినియోగించుకోవాలి
- జూన్ 20 వరకు మెగా లోక్ అదాలత్కు ప్రత్యేక కార్యాచరణ
- ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కళార్చన

వనపర్తి, జూన్ 6 (ప్రజాజ్యోతి):
ప్రజలకు సత్వర, సులభ, తక్కువ ఖర్చుతో న్యాయం అందించడమే జాతీయ మెగా లోక్ అదాలత్ లక్ష్యమని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కళార్చన అన్నారు. పరస్పర అవగాహనతో రాజీకి సిద్ధమైతే వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. శనివారం జిల్లా న్యాయస్థానంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, కోర్టు సిబ్బందితో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. జూన్ 20 వరకు నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి కక్షిదారులకు లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించాలని అధికారులను ఆదేశించారు. కోర్టుల్లో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించడం ద్వారా సమయం, ధనం, శ్రమ ఆదా కావడంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, రోడ్డు ప్రమాద పరిహార కేసులు, చెక్బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ తదితర కేసులను రాజీ మార్గంలో పరిష్కరించడం ద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలోపేతం



అవుతుందని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కక్షిదారునికి లోక్ అదాలత్ ద్వారా లభించే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. రాజీ ద్వారా పరిష్కారం సాధ్యమయ్యే ప్రతి కేసును జాతీయ మెగా లోక్ అదాలత్కు తరలించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. లోక్ అదాలత్లు కేవలం కేసుల పరిష్కార వేదికలు మాత్రమే కాకుండా సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పే ప్రజా న్యాయ వేదికలని ఆమె అన్నారు. రాజీ అనేది ఓటమి కాదని, పరస్పర గౌరవం, అవగాహనతో సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే గొప్ప విజయమని కళార్చన పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు కవిత, కార్తీక్ రెడ్డి, శ్రీలత, అశ్విని, వనపర్తి డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధరత్నం, ఆత్మకూరు సీఐ శివకుమార్, జిల్లాలోని ఎస్సైలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలే లక్ష్యం

- ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ శంకుస్థాపనకు మహబూబ్నగర్ నుంచి రైతుల తరలింపు

మహబూబ్నగర్, జూన్ 6 ( ప్రజాజ్యోతి బ్యూరో ) :
రంగారెడ్డి జిల్లాలో దాదాపు రూ.3,000 కోట్ల వ్యయంతో నిర్మించబడనున్న ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి మహబూబ్నగర్ జిల్లా నుంచి సుమారు 34 బస్సుల్లో రైతులు భారీ సంఖ్యలో




తరలివెళ్తున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు చేపట్టారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు, నిల్వ వసతులు, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ఈ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ కీలక పాత్ర పోషించనుందని అధికారులు తెలిపారు. "రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ పేర్కొంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చింది.
ఈ కార్యక్రమ ఏర్పాట్లను మహబూబ్నగర్ జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ పర్యవేక్షించారు.

## ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- చైర్మన్ సారంగపాణి

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భవానికుంట తండాలో వార్డు సభ



**వర్ధన్నపేట, జూన్ 6, ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలోని భవానికుంట తండాలో శనివారం వార్డు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి హాజరై ప్రజల సమస్యలు, అభిప్రాయాలు, అభివృద్ధి అవసరాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. తండా ప్రాంత ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. వార్డు సభలో ప్రజలు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు వార్డు అభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నునవత్ కమిలి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, వార్డు ప్రత్యేక అధికారి గోపి యాదవ్, ప్రజాప్రతినిధులు నునవత్ కిమా నాయక్, నునవత్ సురేష్, తండా పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా

- మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట జూన్ 6, ప్రజా జ్యోతి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల ముగింపు సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సుల్తాన్ రమ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఈ పథకాన్ని ప్రకటించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. కుటుంబ పెద్ద ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం అందజేస్తారని తెలిపారు. ఈ పథకానికి సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదన్నారు. రాష్ట్రంలోని సుమారు 1.5 కోట్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు మరియు ఇతర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జూన్ 12 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంపెల్లి రవీందర్, గ్రామ సెక్రటరీ రమేష్, మండల స్పెషల్ అధికారి శ్రీపతి, మండల రెవెన్యూ అధికారి ఆసిఫ్, మండల ఎంపీవో పవన్, వర్ధన్నపేట ఎస్సై రాజు, ఏఎన్ఎం అనూష, ఐకేపీ సీసీ భాగ్య, వార్డు సభ్యులు ఎండీ రషీద్, ఎలికట్టె చిన్నరాజు, చెవ్వల్ల సమత, ఇటికాల శ్రీలత, బైరీ కుమారస్వామి, తీగల పారిజాతం, దొమ్మటి రజిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ అక్బర్, తాటికాయాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు

## రైతుల బస్సుకు జెండా ఊపి ప్రారంభించిన నరుకుడు వెంకటయ్య



**వరంగల్, జూన్ 6, ప్రజా జ్యోతి :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం శనివారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మరియు వరంగల్ ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశారు. రైతులతో కోహెడకు బయలుదేరిన బస్సును వర్ధన్నపేట వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. కోహెడలో నిర్మించనున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ రైతులకు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు మార్కెటింగ్ అవకాశాలు విస్తరించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ మార్కెట్ ద్వారా రాష్ట్ర రైతులకు అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార అవకాశాలు కలుగుతాయని, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, రవాణా, విక్రయ వ్యవస్థలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## గ్రామ సమస్యలపై గ్రామ సభలో అర్థవంతమైన చర్చ జరగాలి

- మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి
- తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ గ్రామ పంచాయతీల ప్రధాన బాధ్యత
- ఎంపీడీవో కూచన ప్రకాశ్





**రాయపర్తి జూన్ 06 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల పరిధిలోని కాట్రపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం సర్పంచ్ రాపాక పద్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాయపర్తి మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాశ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో గ్రామ సభలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. గ్రామంలోని వివిధ సమస్యలపై ప్రజలందరూ గ్రామ సభలో భాగస్వాములై అర్థవంతమైన చర్చ జరపాలని, తద్వారానేప్రజాస్వామ్యయుతంగా సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాశ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు అందించడం, పారిశుధ్య పరిరక్షణ మరియు వీధి దీపాల సక్రమ నిర్వహణ గ్రామ పంచాయతీ యొక్క ప్రాథమిక మరియు ప్రధాన బాధ్యత లు అని స్పష్టం చేశారు. ఈ పనుల్లో ఎలాంటి అలసత్వం వహించకుండా పంచాయతీ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వీధి దీపాలు వెలిగేలా చూడాలని సూచించారు. సభాధ్యక్షత వహించిన సర్పంచ్ రాపాక పద్మ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, కాట్రపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు వార్డు సభ్యులు, ప్రజల సహకారంతో నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండ్ల పల్లి మధు వార్డు సభ్యులు చిట్యాల వెంకన్న, కోలుకొండ ప్రశాంత్ ముప్పిడి మమత, కందుకూరి నరేందర్, మహ్మద్ యాస్మిన్, పంచాయితీ కార్యదర్శి రాజేందర్ మరియు అధికారులు ప్రజలు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఏడిఎంసి పోస్టును ఎలా నియమిస్తారు

- ప్రభుత్వ పోస్టును నామినేటెడ్ పోస్ట లాగా నియమిస్తారా. - బిఆర్ఎస్ మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ



నర్సంపేట పట్టణ మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఏ డిఎంసి పోస్టును ఎలా నియమిస్తారు.ప్రభుత్వ పోస్టును నామినేటెడ్ పోస్ట లాగా నియమిస్తా ఎడిఎంసీగా వచ్చిన వాణిశ్రీని విధుల్లో చేర కుండా చేసింది ఇందుకేనా బిఆర్ఎస్ మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ నర్సంపేట పట్టణ మున్సిపల్ పరిధిలో (అసిస్టెంట్ డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్)గా ఎలాంటి అర్హత లేని వారిని నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నోటిఫికేషన్ లేకుండా ఎలా నియమిస్తారని బి ఆర్ ఎస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని స్వయం సంఘాలుగా ఏర్పడి పట్టణ సమాఖ్య టిఎల్ఎఫ్ పరిధిలో 51 ఎస్ ఎల్ ఎఫ్ సంఘాలు పనిచేస్తున్నాయి.ఈ సంఘాల ఆర్థిక లావాదేవీలు చూడడానికి మహిళలను చైతన్యవంతులు గా చేయడానికి ఆర్పీలు ఉంటారు. వీరిపై పర్యవేక్షణ చేయడానికి ఏ డి ఎం సి, డి ఎం సి లు ఉంటారు. గతంలో పనిచేసిన ఏడిఎంసీ బదిలీపై వెళ్లారు తమ స్థానంలో కొత్తగా జనగామ నుండి ఏ డి ఎం సి వాణిశ్రీ బదిలీపై నర్సంపేట మున్సిపాలిటీకి వచ్చారు కానీ ఆమెను జాయిన్ కావద్దని మున్సిపల్ కమిషనర్ పాలకవర్గం హుకుం జారి చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో ఉంటూ జీతం తీసుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఏడిఎంసీగా నిన్నటిదాకా టిఎల్ఎఫ్ అధ్యక్షురాలుగా పనిచేసిన నీరుజనను నియమించాలని కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ చెప్పడంలో ఆంతర్యమేంటని ఏ డి ఎం సి పోస్టు ఏమైనా నామినేటెడ్ పోస్టు అని ప్రశ్నించారు. కొత్త పోస్టు మంజూరు కావాలంటే హైదరాబాద్ మెప్మా నుండి జిల్లా కలెక్టర్ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వాలి ఎడిఎంసీ క్వాలిఫికేషన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ లో సోషియాలజీ డిపార్ట్మెంట్ లేదా ఎమ్మెస్ డబ్ల్యూ తో పాటు పి జి డి సి ఏ చేసి కనీసం ఐదు సంవత్సరాల అనుభవం గ్రూపుల మీద ఉండాలి ఇలాంటి నిబంధనలను పాతరెసి టి ఎల్ ఎఫ్ ఓబీ కి సమాచారం ఇవ్వకుండా రాజీనామా చేసి, గత రెండు సంవత్సరాలుగా టి ఎల్ ఎఫ్ లో జరిగిన ఆర్థిక లావాదేవీలపై సోషల్ ఆడిట్ నిర్వహించి మహాసభ జరుపకుండా ఎలా రాజీనామా చేసి ఎడిఎంసి బాధ్యతలు తీసుకుంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ ద్వారా అర్హులను నియమించాలని లేకుంటే బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయిని సునీత, విజయ రాణి, స్వరూప, రేణుక, పద్మ,లింగమ్మ పాల్గొన్నారు.

# బాల పంచాయతీలతో గ్రామాభివృద్ధికి బాట







- పిల్లల రక్షణ, సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర
- సెంట్రల్ జోన్ డిసిపీ ధార కవిత

**హసన్‌పర్తి, జూన్ 6(ప్రజాజ్యోతి) :** గ్రామాభివృద్ధి, బాలల రక్షణలో బాల పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయని వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపీ ధార కవిత అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళల భద్రత విభాగం సూచనల మేరకు వరంగల్ పోలీసు కమిషనరేట్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలం వంగపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ధార కవిత మాట్లాడుతూ, పోలీసు శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా బాల పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బాలల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, తమ సమస్యలను తామే గుర్తించి పరిష్కార మార్గాలను సూచించే సామర్థ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు.బాల పంచాయతీ సభ్యులు గ్రామం, పాఠశాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పిల్లలు గుర్తించిన ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. భవిష్యత్తులో గ్రామాభివృద్ధితో పాటు బాలల సంక్షేమంలోనూ బాల పంచాయతీల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన బాల పంచాయతీ సభ్యులకు అభినందనలు తెలిపారు. వారికి గుర్తింపు చిహ్నాలను అందజేశారు. బాల పంచాయతీ కార్యక్రమాల నమోదు కోసం రూపొందించిన నమోదు పుస్తకాన్ని ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు, అధికారులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రానున్న రెండేళ్ల పాటు పిల్లలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. మహిళల భద్రత విభాగానికి చెందిన డిఎస్పీ ఎర్నా మాట్లాడుతూ, ప్రయోగాత్మక ప్రణాళికలో భాగంగా రాష్ట్రంలోని ఎనిమిది గ్రామాల్లో బాల పంచాయతీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు గుర్తించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా విస్తరించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త జన్ను క్రాంతి, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ జాన్ నరసింహులు,సీఐ మహేందర్, ఎస్సై లు రవి, స్వాతి, సుధాకర్, మండల విద్యాధికారి శ్రీనివాస్, బాలల సంక్షేమ సంఘ సభ్యుడు దామోదర్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ములుగును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పిస్తాం
- పర్యాటక కేంద్రాలకు దీటుగా ములుగు పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నాం
- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పిస్తున్నామని,పర్యాటక కేంద్రాలకు దీటుగా ములుగు పట్టణ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీఆర్ఆర్ 2025-26 నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ములుగు పట్టణ పరిధిలో 163వ జాతీయ రహదారి నుండి ఎరుకల వాడ వరకు రూ.6 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ,డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు, జాతీయ రహదారి-163 నుండి ఎస్సీ కాలనీ వరకు రూ.5 కోట్ల 75 లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు, అలాగే ములుగు పట్టణ తూర్పు ప్రాం తంలో రూ.5 కోట్ల 95 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు,డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ములుగు మున్సిపాలిటీ పరిధిలో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కల్వర్టుల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ములుగు మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుండి పట్టణాన్ని మరింత సుందరంగా, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి ప్రజలకు మెరు గైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ములుగు పట్టణాన్ని అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన మున్సిపల్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రామప్ప, జంగాలపల్లి, మేడారం ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన జంక్షన్ల తరహాలో గట్టమ్మ జంక్షన్‌తో పాటు ములుగు బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు, తహశీల్దార్ కార్యాలయం, కలెక్టరేట్ ఎదురు భాగం వంటి కీలక ప్రాంతాల్లో జంక్షన్ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అనుగుణంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రింగ్ రోడ్ నిర్మాణ ప్రతిపాదనపై పరిశీలన జరుగుతోందని, కలెక్టరేట్, యూనివర్సిటీ, దేవగిరి పట్నం ప్రాంతాలను అనుసంధానించే రింగ్ రోడ్ మార్గాలపై పంచాయతీ రాజ్,మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అనుకూ లమైన మార్గాన్ని





ఎంపిక చేయాలని సూచించారు. రైతులకు, ప్రజలకు, గృహాలకు నష్టం కలగకుండా రహదారి అభివృద్ధి చేపట్టడం ద్వారా పట్టణంలో భారీ వాహనాల రద్దీని తగ్గించడంతో పాటు ప్రత్యేక సందర్భాల్లో ట్రాఫిక్ మళ్లింపులకు కూడా సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, నాణ్యతతో సకాలంలో పూర్తి అయ్యేలా సహకరించాలని కోరారు.ములుగు జిల్లా పర్యాటక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని ఆధునిక మౌళిక వసతులతో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి,మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ సంపత్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, కౌన్సిలర్లు,స్థానిక ప్రజాప్రతి నిధులు,కో-ఆప్షన్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామ రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రాయపర్తి జూన్ 6 ప్రజా జ్యోతి :** మండలములోని మైలారం గ్రామం రెడ్డి సంఘం నూతన గ్రామ కమిటీని శనివారం గ్రామరెడ్డి సంఘం ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సంది మహేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు పరుపాటి యాకుబ్ రెడ్డి కార్యదర్శి: వెలుమరెడ్డి మహేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి: తాళ్ల సందీప్ రెడ్డి కోశాధికారులు: పరుపాటి రాజేందర్ రెడ్డి ,సహకోశాధికారులు: ఈరెడ్డి వెంకట్ రెడ్డి, గౌరవ సలహాదారులు: 1, లేతకుల సుధాకర్ రెడ్డి 2, లేతకుల యాదవ రెడ్డి (మాజీ సర్పంచ్) 3, ఐరెడ్డి వెంకటరెడ్డి సమాచార ప్రతినిధ, లేతకుల మహేందర్ రెడ్డి, సంఘానికి కమిటీ సభ్యులు, 1, పరుపాటి కిరణ్ కుమార్ రెడ్డి, 2, ఐరెడ్డి ఎల్లారెడ్డి, 3, లేతకుల మహేందర్ రెడ్డి, 4, తాళ్ల మహబూబ్ రెడ్డి. 5, పరుపాటి జనార్ధన్ రెడ్డి, కమిటీగా ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీ రెడ్డి సంఘం అభివృద్ధికి, సామాజిక ఐక్యతకు, యువత ప్రోత్సాహానికి మరియు సేవా కార్యక్రమాల నిర్వహణకు విశ కృషి చేసి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని సంఘ సభ్యులమైన మేము ఆకాంక్షిస్తున్నాం. నూతన కమిటీ సభ్యులందరూ సమిష్టిగా పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఉన్నత శిఖరా లకు తీసుకెళ్లాలని కోరుకుంటూ మరోసారి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

## బాధిత కుటుంబానికి ఆదర్శ పొదుపు సంఘం ఆర్థిక సహాయం



**రాయపర్తి జూన్ ఈ 06 ప్రజా జ్యోతి :** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఆదర్శ పొదుపు సంఘం సభ్యులు ఎండి అబ్బాస్ తండ్రి ఎం.డి. యాకూబ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను శనివారం ఆదర్శ పొదుపు సంఘం అధ్యక్ష , కార్యవర్గ సభ్యులు కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామంలో శనివారం పరామర్శించి సంఘం నుండి అందించే 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిరికొండ వెంకన్న సభ్యులు ఎండి అబ్బాస్, సైదులు, నాసర్, యాకూబ్, జలీల్, ఆరిఫ్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం

ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఆయా, ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



**భీమదేవరపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి :** మండలంలోని ప్రీ-ప్రైమరీ తరగతులు మంజూరైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో గౌరవ వేతనం ప్రాతిపదికన ఆయా, ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం.సునీతారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భీమదేవరపల్లి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గంగిరెద్దుల కాలనీ భీమదేవరపల్లి పాఠశాలల్లో ఈ నియామకాలు చేపడుతున్నామని చెప్పారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు జూన్ 8, 2026లోపు సంబంధిత పాఠశాలల్లో నిర్ణీత దరఖాస్తు ఫారంతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు అందుబాటులో ఉండేలా ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను జూన్ 9న మండల విద్యాశాఖ కార్యాలయానికి పంపించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించినట్లు పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో ముందుగా సంబంధిత గ్రామం లేదా ఆవాసానికి చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామని, అనంతరం మండలంలోని ఇతర గ్రామాల అభ్యర్థులను పరిగణనలోకి తీసుకుంటామని ఆమె తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సునీతారాణి కోరారు.

## బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు ప్రచారం



**వర్ధన్నపేట, జూన్ 6,ప్రజా జ్యోతి :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి పాఠశాల ఉపాధ్యాయులు టేకులతండ గ్రామంలో విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, అర్హతలు కలిగిన నిష్ణాత ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని వివరించారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, ఇతర విద్యా సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం తరుగు లేకుండా కొనుగోలు చేయాలి..

తుంగతుర్తి, జూన్ 6,(ప్రజా జ్యోతి):
శుక్రవారం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యం ప్రభుత్వమే బాధ్యత వహించి కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ మాజీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు సేవాసహాకార సంఘం



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని శనివారం పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. మండలం లోని వెంపటి,గొట్టిపర్తి, రావులపల్లి, గానుగుబండ, కొత్తగూడెం, అన్నారం, సంగెం గ్రామాల్లో ధాన్యం సేకరణ లొ జాప్యం జరగడం వలన శుక్రవారం కురిసిన వర్షానికి పూర్తిగా తడిసి పోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తుందన్నారు. రైతు భరోసా ఇవ్వకున్న రుణ మాఫీ చేయకున్నా,రైతు బీమా రద్దు చేసినప్పటికీ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో పోస్తే సకాలం లో కాంటాలు వేయకపో వడంతో పాటు లారీలు పంపక దిగుమతులు త్వరగా చేయకపోవడం వలన కోతలు విధించడం తో రైతాంగం పూర్తిగా నష్ట పోయి అప్పులపాలయ్యారని అన్నారు. అందుకే అబద్ధాల రైతు వ్యతిరేఖ ప్రభుత్వానికి తగిన శాస్తి చేసేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండగానీ రాములు గౌడ్,యాకు నాయక్,భాస్కర్, వీరన్న,వెంకటేష్,నల్లబెల్లి వెంకటేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- నేడు మర్రిగూడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహణ
- ఉచితంగా పరీక్షలు,మందుల పంపిణీ, శాస్త్రచికిత్సలు
- సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్

మర్రిగూడ, జూన్ 06 (ప్రజా జ్యోతి ):
కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని సర్పంచ్ వీరమళ్ళ శిరీష



లోకేష్ గౌడ్ పిలుపునిచ్చారు. నేడు జరిగే మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 9:00 గంటల నుండి ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం కానుందని,
ఈ శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ, నిపుణులైన కంటి వైద్యులచే రోగులకు అత్యాధునిక పరీక్షలు నిర్వహిస్తారని సర్పంచ్ తెలిపారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. అలాగే, కంటి శుక్లాల సమస్యతో బాధపడుతూ ఆపరేషన్ అవసర మైన వారిని ఫౌండేషన్ ఖర్చులతోనే హైదరాబాద్‌కు తరలించి, ఉచితంగా శస్త్రచికిత్స చేయించి, తిరిగి సురక్షితంగా గ్రామానికి చేర్చేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆమె వివరించారు.50 సంవత్సరాలు పైబడిన వారు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరానికి హాజరుకావచ్చని,శిబిరానికి వచ్చే రోగులు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.ప్రస్తుతం కంటి సమస్యల కోసం ఏవైనా మందులు లేదా డ్రాప్స్ వాడుతుంటే వాటిని కూడా వెంట తీసుకురావాలని సూచించారు.మండల పరిధిలోని ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియో గించుకోవాలని, ఉదయం 9 గంటలకే శిబిరానికి చేరుకుని పేరు నమోదు చేసుకోవాలని సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ కోరారు.

# రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకే అందాలి

### ఎమ్మెల్యే మందుల సామేల్
### ఎంపీడీవోల సమీక్షా సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

తుంగతుర్తి, జూన్ 6,(ప్రజా జ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇండ్లు అందేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సూచించారు. తుంగతుర్తి నియోజక



వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం తొమ్మిది మండలాల ఎంపీడీవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలు, మండలాల్లో నిజమైన లబ్ధిదారులను గుర్తించి పారదర్శ కంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని, అర్హత ఉన్న ఏ పేద కుటుంబం కూడా పథకానికి దూరం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసి, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం, మార్గదర్శకాలు అందించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఎంపీడీవోలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రామసభలు వేదిక కావాలి : తహసీల్దార్ సరిత

మునగాల, జూన్ 06 (ప్రజాజ్యోతి):
గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా గుర్తించి, వాటి పరిష్కా రానికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక గ్రామసభలు ఎంతో ఉపయోగపడతాయని తహసీల్దార్ సరిత అన్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మునగాల మండల కేంద్రంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరిత మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరాలంటే గ్రామసభల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామసభల ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు, వాటికి తక్షణ పరిష్కార మార్గాలను సూచించే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల సహకారం ఉండాలని కోరారు. గ్రామసభలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని తమ శాఖల ద్వారా



అమలవుతున్న పథకాలు, సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
వ్యవసాయం, విద్యుత్, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమం, ఆరోగ్యం, గ్రామ పంచాయతీ తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై వివరాలు తెలియ జేశారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇస్తూ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చ జరిగింది. గ్రామ ప్రజలు తమ సమస్యలు, అవసరాలను సభ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, సహకార సంఘం చైర్మన్ కందిబండ సత్యనా రాయణ, మండల స్పెషల్ ఆఫీసర్ మరియు డిప్యూటీ సీఈవో మహాలక్ష్మి, ఎంపీడీవో రమేష్, దీన్‌దయాల్ అంగన్‌వాడీ జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, ఎంఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ రవి, విద్యుత్ శాఖ ఏఈ, వ్యవసాయ శాఖ ఈవో రాజు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సీఐ రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, గ్రామ పెద్దలు దేవర వెంకటరెడ్డి, గండు అంజయ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభ విజయవంతంగా నిర్వహించబడగా, ప్రజలు తమ సమస్యలను అధికారుల ముందుంచేందుకు అవకాశం కల్పించినందుకు గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# 'ప్రజా జ్యోతి' కథనానికి అదిరిపోయే స్పందన

## కోదాడ డివైడర్లపై మొక్కల రక్షణకు మున్సిపల్ అధికారులు, పాలకవర్గం యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభం!

### కోదాడ మెయిన్ రోడ్డు డివైడర్లపై మొక్కల పునరుద్ధరణ పనులు షురూ!
### ఎండిపోతున్న హరితహారం మొక్కలకు జీవం
### ట్రాక్టర్లతో మట్టిని నింపి, పాదులు తీస్తూ చకచకా సాగుతున్న పనులు

కోదాడ టౌన్ ,జూన్ 06 (ప్రజాజ్యోతి):
కోదాడ పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారి డివైడర్లపై ఎండిపోతున్న హరితహారం మొక్కల దుస్థితిపై తెలుగు దినపత్రిక 'ప్రజాజ్యోతి' లో జూన్ 1న ప్రచురితమైన ప్రత్యేక కథనం మున్సిపల్ అధికారులను, పాలకవర్గాన్ని కదిలించింది. డివైడర్లలో మట్టి కూరుకుపోయి పోసిన నీరు



నిలబడక, మొక్కలు ఎండిపోతున్న వైనంపై పత్రికలో వచ్చిన ఫొటోలతో కూడిన కథనానికి మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించింది.మున్సిపల్ ఉన్నతాధి కారులు మరియు పాలకవర్గ సభ్యుల ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం నుంచే మున్సిపల్ సిబ్బంది కోదాడ మెయిన్ రోడ్డుపై పనులను ప్రారంభించారు. డివైడర్ల మధ్య మొక్కలు నాటిన ఇరుకైన గదుల్లో పేరుకుపోయిన పాత మట్టిని, వ్యర్థాలను తొలగించి, మొక్కల వేర్లకు బలం చేకూరేలా ప్రక్రియను చేపట్టారు.గతంలో నీరు పోసినా రోడ్డుపైకి వృథాగా పోతుందన్న విమర్శల నేపథ్యంలో, సిబ్బంది ప్రతి మొక్కకూ చుట్టూ క్రమ పద్ధతిలో మట్టితో పాదులు ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల వాటర్ ట్యాంకర్ల ద్వారా పోసే నీరు వృథా కాకుండా నేరుగా మొక్కల వేర్లకు అందుతుందని అధికారులు తెలిపారు. ఎండిపోయే దశకు చేరిన మొక్కలను గుర్తించి వాటికి ప్రత్యేకంగా నీటి తడులు అందిస్తామని తెలియజేసినారు.

**సమస్యలను ఎత్తిచూపిన పత్రికకు అభినందనలు:**




ప్రజాజ్యోతి
మున్సిపల్ నిర్లక్ష్యం, ఎండిపోతున్న
హరితహారం మొక్కలు!

పట్టణ సౌందర్యీకరణలో ఎక్కడా అలసత్వాన్ని సహించేది లేదని మున్సిపల్ అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. డివైడర్లపై మొక్కల దుస్థితిని తమ దృష్టికి తీసుకొచ్చి, మున్సిపాలిటీని అప్రమత్తం చేసిన 'ప్రజా జ్యోతి' పత్రిక యాజమాన్యానికి, ప్రతిని ధులకు స్థానిక ప్రజలు మరియు పట్టణ ప్రముఖులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నారు. ఇకపై ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోసేలా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని అధికారులు పాలకవర్గం సభ్యులు తెలియజేస్తున్నారు.

# ఉపాధి పనుల మధ్య వినూత్న పెళ్లి వేడుక

### కూలీల సందడిలో వృద్ధ జంటకు వివాహం
### పనికి వచ్చిన చోటే పెళ్లి పీటలు
### చెట్ల నీడలో సందడిగా సాగిన వివాహ వేడుక
### వెంపటి లో ఆసక్తికర సంఘటన

తుంగతుర్తి, జూన్ 6,(ప్రజా జ్యోతి):
ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలు పనులతో పాటు



వినూత్నంగా ఓ వివాహ వేడుకను నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న సమయంలో చెట్ల నీడన ఓ వృద్ధ జంటకు సంప్రదాయ పద్ధతిలో పెళ్లి వేడుక నిర్వహించారు. మహిళా కూలీలు పూలమాలలు వేసి, ఆకులతో అలంకరించి వధూవరులుగా ముస్తాబు చేశారు. అనంతరం ఒకరికొకరు తీపి తినిపిస్తూ ఆశీర్వాదాల మధ్య వివాహం జరిగినట్లుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టపగలు వృద్ధ వధూవ రులకు అరుంధతి నక్షత్రాన్ని చూపిస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న కూలీలు హర్షధ్వానాలు చేస్తూ సందడి చేశారు.
వృద్ధ దంపతులు కూడా ఆనందంగా పాల్గొని అందరినీ



నవ్వుల్లో ముంచెత్తారు. ఉపాధి పనుల ఒత్తిడిని కాసేపు మరిచిపోయి, కూలీలు కలిసి ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. అక్కడి వారంతా ఈ సరదా వేడుకను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించగా, ఆ దృశ్యాలు చూసిన వారిని ఆకట్టుకుంటు న్నాయి.

# ఘనంగా ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య జన్మదిన వేడుకలు

ఆలేరు జూన్ 6 ప్రజా జ్యోతి
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు, గ్రామ సర్పంచ్ కంతి మధు ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య, మాజీ ఉప సర్పంచ్ కిష్టయ్య,



వార్డ్ మెంబర్ బాలరాజు, బిక్షపతి, పార్టీ నాయకులు ఆంజనేయులు, రసూల్ , అయోధ్య, శ్రీశైలం ,యాకయ్య, శ్రీను, స్వామి, మధు, రాజశేఖర్, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సైనిక మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్యోగావకాశం.. అర్హులైన ఫ్యాకల్టీకి ఆహ్వానం

భూదాన్ పోచంపల్లి, జూన్ 6 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశముఖి గ్రామంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ సైనిక



మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ఏఎఫ్సిఏటి, సిడిఎస్ (యూపిఎస్సి) వంటి ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షలకు శిక్షణ అందించేందుకు అర్హత కలిగిన ట్రైనర్స్, ఫ్యాకల్టీ నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత తెలిపారు. గణితం, రీజనింగ్, ఆప్టిట్యూడ్, ఇంగ్లీష్, జనరల్ స్టడీస్ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సాధారణ జ్ఞానం, కరెంట్ అఫైర్స్) సబ్జెక్టులలో నైపుణ్యం, సంబంధిత అర్హతలు మరియు ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, సంబంధిత ధృవీకరణ పత్రాలను కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9912322580 నంబర్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# పూర్వ ప్రాథమిక బోధకులు, ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

మునగాల, జూన్ 6 (ప్రజాజ్యోతి):
మునగాల మండలంలోని ఐదు గ్రామాల ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ తరగతులు ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిన నేపథ్యంలో పూర్వ ప్రాథమిక బోధకులు మరియు ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి పిడుదల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంబంధిత పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో దరఖాస్తులు సమర్పిం చవచ్చని చెప్పారు. గ్రామీణ ప్రాంత చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రీ–ప్రైమరీ తరగతు లను ప్రారంభిస్తున్నదని, అందులో భాగంగా స్థానిక అర్హులైన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పూర్వ ప్రాథమిక బోధకుల పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు కనీసం ఏడవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని చెప్పారు. అదేవిధంగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తాము దరఖాస్తు చేస్తున్న గ్రామానికి చెందిన వారే అయి ఉండాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, నివాస ధ్రువీకరణ పత్రాలు మరియు అవసరమైన ఇతర పత్రాలతో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని మండల విద్యాధికారి తెలిపారు. స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# తుంగతుర్తి గ్రంథాలయ ఛైర్మన్ గా వీరబోయిన గంగరాజు యాదవ్ నియామకం

తుంగతుర్తి, జూన్ 6,(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని గ్రంథాలయ చైర్మన్ గా వీరబోయిన గంగరాజు యాదవ్ నియమాకమయ్యారు. ఈ మేరకు శనివారం



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సామేలు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గంగరాజు యాదవ్ మాట్లాడుతూ.... గ్రంథాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహక రించిన ఎమ్మెల్యే మందుల సామేలు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వంగవీటి రామారావు, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు రేగటి రవి, దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, కొండ రాజు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్లాట్లు కొనుగోలుదారులకు షాక్ కబురు



**నందిపేట్, ప్రజాజ్యోతి**
తెలంగాణ ప్రభుత్వం తాజాగా మార్కెట్ విలువలను పెంచడంతో నందిపేట మండలంలో స్థలాల రిజిస్ట్రేషన్ ఖర్చులు భారీగా పెరగనున్నాయి. నందిపేట గ్రామంలో నివాస ప్రాంతాల గజం విలువ ఇప్పటివరకు ఉన్న రూ.1,100 నుంచి రూ.1,700కు పెరగగా, ప్రధాన రహదారి వెంట ఉన్న ప్రాంతాల్లో గజం విలువను రూ.1,900గా నిర్ణయించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో గజం విలువ రూ.500 నుంచి రూ.900కు పెరిగింది. ఈ పెంపుతో స్థలాల కొనుగోలు, రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి అదనపు ఆర్థిక భారం పడనుంది. గతంలో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే రిజిస్ట్రేషన్లకు ఇప్పుడు దాదాపు రెట్టింపు రుసుము చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంతో పాటు ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే మధ్యతరగతి ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కొత్త మార్కెట్ విలువలు అమల్లోకి రావడంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు పెరిగే అవకాశముందని స్థానికులు పేర్కొంటున్నారు.

# గడ్కోలు గ్రామంలో ప్రత్యేక గ్రామసభ



**సిరికొండ (ప్రజా జ్యోతి)జూన్ 6**
సిరికొండ మండలం గడ్కోలు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజులకు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జల సంరక్షణ, పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు దోమల నివారణ పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు కార్యక్రమం లో ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి సర్పంచ్ సంద్ర లతా శంకర్ , ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, గ్రామ పంచాయతీ అధికారి ఉదయ్ కుమార్, ఏఈఓ శ్రావణి,వార్డు సభ్యులు అఖిల్, అరిగెల సావిత్రి, గుద్దేటి లక్ష్మి, బాదావత్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిరికొండలో మహిళా
# సంఘ భవనానికి భూమి పూజ



**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 6**
సిరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని అంగడి బజార్ వద్ద శనివారం మహిళా సంఘం భవనా నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఎంపీడీవో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ భవనం మహిళా సమైక్య అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపిఎం సువర్ణ, సర్పంచ్ సాయిచరణ్, ఉప సర్పంచ్ శోభన్ వీడీసీ సభ్యులు మహిళా సంఘ సభ్యులు సీసీలు, వివోఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్డ్‌లో
# ప్రతిభ చాటిన సత్యశోధక్ పూర్వ విద్యార్థులు

- విద్యార్థులను అభినదించిన ప్రిన్సిపాల్ నర్సయ్య




**సిరికొండ ( ప్రజా జ్యోతి ), జూన్ 6 .**
సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థులు దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక ఐఐటి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలలో ఒకటైన జేఈఈ అడ్వాన్స్డ్ 2026 ఫలితాలలో సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ర్యాంకులు సాధించడం పాఠశాలకు గర్వకారణమని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు గిరిజన (ఎస్టీ ) విభాగంలో జి. శ్రీకాంత్ 797వ ర్యాంకు, డి. నీరజ్ రాథోడ్ 1958వ ర్యాంకు, వెనుకబడిన తరగతుల (బీసీ) విభాగంలో కె. దామోదర్ 4005వ ర్యాంకు, జి. విక్రం 4913వ ర్యాంకు, సాధించి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు. నలుగురు పూర్వ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్డ్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం విశేషం. శనివారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి అభినందించడమైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ కష్టపడి చదవడం, సరైన ప్రణాళికతో ముందుకు సాగడం మరియు ఉన్నత లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించడం వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజేశ్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాయాపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహణ



**నందిపేట ప్రజాజ్యోతి:**
మండలంలోని మాయాపూర్ గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాలపై చర్చించారు. వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని రైతులకు అధికారులు సూచించారు. అలాగే ప్రతి కుటుంబం కనీసం మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, ప్రత్యేక అధికారి సంతోష్ రెడ్డి పాల్గొనగా, గ్రామ సర్పంచ్ బ్యాగరి జీవన్ అధ్యక్షత వహించారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జర్నలిస్టు మిత్రులకు రెయిన్‌కోట్లు
# పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 06. (ప్రజాజ్యోతి)**
వర్షాకాలంలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు ఉపయోగపడేలా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు రెయిన్‌కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు, వర్షాలు, ఇతర ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలకు సమయానుకూలంగా సమాచారాన్ని చేరవేస్తూ జర్నలిస్టులు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో వార్తల సేకరణ కోసం క్షేత్రస్థాయిలో పర్యటించే మీడియా ప్రతినిధులకు రెయిన్‌కోట్లు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పరిపాలనకు మీడియా ఎల్లప్పుడూ సహకరిస్తోందని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ వి గిరి, డిపిఆర్ఓ తిరుమల, డిపిఓ మురళి, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రింట్ అండ్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సమాచార శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి

- ఎంఎస్‌పి చట్టం చేసి అమలు చేయాలి
- మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ డిమాండ్







**సిరికొండ (ప్రజా జ్యోతి) జూన్ 6**
సిరికొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని,ఎం.ఎస్.పి. చట్టం చేసి అమలు చేయాలని. జూ×(మీా) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ డిమాండ్ చేశారు. అఖిల భారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహాసభ పిలుపు మేరకు సిరికొండ లో శనివారం నాడు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.జూ×(మీా) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ మాట్లాడుతు: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులపై కక్షగట్టి కార్పొరేట్లకు అనుకూలంగా చర్యలు తీసుకుంటున్నది. క్రమక్రమేనా వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పొరేట్ల చేతిలో పెట్టడానికి కుట్రపడుతున్నదని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే ఎరువుల ధరలను ఒక్కో బస్తా పై 300 నుంచి 500 వరకు పెంచి రైతుల వెన్ను విరిచింది. ఎరువుల ధరలను పెంచడమే కాకుండా ఎరువులు రైతులకు అందకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకుంటుంది. వ్యవసాయ ఉత్పత్తులైన వరి ధాన్యం మాకు మొక్కజొన్న తదితర పంటలకు అరకొర మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకున్నది. కనీస మద్దతు ధరల చట్టబద్ధత కల్పించడానికి ఎం ఎస్ పి చట్టాన్ని చేయమని రైతులు డిమాండ్ చేస్తుంటే అనేక ఆందోళనలు చేసిన చెవిటివాడు ముందు శంఖం ఊదినట్లే ఉన్నది. ప్రధాని మోడీ రైతుల పై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే భారీగా పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, ఎం.ఎస్.పి చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి అమలుకు పునుకోవడం లేదు అన్నారు. రైతుకు ఇచ్చే ఇందిరా ఆత్మీయ రైతు భరోసా ను సకాలంలో అందివ్వాల్ని, ఎరువులు, విత్తనాలను సమయనుకూలంగా అందించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ మండల నాయకులు ఇ రమేష్, బి కిశోర్, అఖిల భారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, జిల్లా నాయకులు బి సర్పంచ్, మండల నాయకులు వి భూమాగౌడ్, జి కిరణ్, ఎన్ రాములు, ఎస్ గంగాధర్, పి ఎల్లయ్య, జే రాజు, ఎం పండరి, ఎన్ చిన్నరాజన్న, ఇ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ, వార్డు సభలు

- తాగునీటి అవసరాల కోసం త్వరలో నిజాంసాగర్ ద్వారా నీటి విడుదల
- ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి
- పంటల మార్పిడి ఆవశ్యకతను గుర్తించాలి
- హుమ్నాపూర్ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి





**నిజామాబాద్, జూన్ 06 :**
సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత



పాఠశాల ఆవరణలో శనివారం స్థానిక సర్పంచ్ అప్పిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జయజయహే తెలంగాణ గీతాలాపనతో సభకు శ్రీకారం చుట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. పంటల మార్పిడి, సరైన మోతాదులో ఎరువుల వినియోగం, రక్షిత మంచినీటి సరఫరా, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాల సంరక్షణ, విరివిగా మొక్కల పెంపకం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, వానాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా అరుదైన ఘనతను కలిగి ఉన్నదని గుర్తు చేశారు. పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ సాగు రంగంలో ప్రత్యేకతను చాటాలని రైతులకు సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున, తక్కువ సాగు నీటి అవసరం కలిగిన పంటలను విత్తుకోవాలని




హితవు పలికారు. ప్రభుత్వం నోటిఫై చేసిన ఆయా పంట రకాలనే సాగు చేయాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, అర్హులైన రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ దోహదపడుతుందని తెలిపారు. కాగా, వర్షాభావ పరిస్థితులు తలెత్తినా కూడా బోధన్, నిజామాబాద్ పట్టణాలు, నిర్దేశిత గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రానున్న రెండు రోజులలో నిజాంసాగర్ నీటిని విడుదల చేయించి, బెల్లాల్ చెరువులోకి మళ్లించడం జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ఈగలు, దోమల వ్యాప్తిని నివారించవచ్చని, తద్వారా వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను



గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కలెక్టర్ బోర్డుపై ముఖ్యమైన తేదీలు, ఇతర వివరాలు రాస్తూ అవగాహన కల్పించారు. జూన్ 25 నుండి బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహిస్తారని, వారికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు. గ్రామ సభలో బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, ఏసీపీ శ్రీనివాస్, డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రశాంత్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వార్డు సభల ద్వారా ప్రజల
# భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతానికి అందరూ సహకరించాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 06. (ప్రజాజ్యోతి)**
ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 40వ వార్డులో శనివారం వార్డు సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వార్డు సభలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రతి కుటుంబం చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపాలిటీకి అందించాలని సూచించారు. "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా మురుగు కాలువల పూడిక తొలగింపు, నీరు నిల్వ కాకుండా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారులు ,వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని , పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటువ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా, సురక్షితంగా వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పోలీసు అధికారులు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీ వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) ఎన్.వై. గిరి, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, తహసీల్దార్ హిమబిందు,పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## పాఠశాల పునఃప్రారంభం రోజునే
# విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ

మండల విద్యాధికారి శ్రీహరి



**గాంధారి, జూన్ 06 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పాఠశాల పునఃప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు శనివారం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గాంధారి జెడ్పీహెచ్ఎస్ కేంద్రం నుంచి పాఠ్యపుస్తకాలు, మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ) నుంచి నోటు పుస్తకాలను స్వీకరించి సంబంధిత పాఠశాలలకు తరలించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మొదటి రోజునే ప్రతి విద్యార్థికి అవసరమైన పాఠ్య, నోటు పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వి. శ్రీహరి తెలిపారు.పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎంఆర్సీ సిబ్బంది, సీఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యార్థులు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పాఠ్యాంశాలను సక్రమంగా అభ్యసించేలా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని అధికారులు పేర్కొన్నారు.

# లోక్ అదాలత్‌తో వివాదాలకు ముగింపు

● కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి: న్యాయమూర్తి హేమలత

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
కోర్టుల్లో ఏళ్లతరబడి సాగే వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ ఒక సువర్ణ అవకాశమని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం.హేమలత పేర్కొన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతంపై శుక్రవారం ఆమె పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. రాజీపడదగ్గ కేసుల్లో ఇరువర్గాలు పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకుని కలిసిమెలిసి జీవించాలన్నారు. లోక్ అదాలత్ తీర్పే అంతిమమని, దీనిపై అప్పీలు ఉ




ండదని స్పష్టం చేశారు. గరిష్ఠ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా పోలీస్ అధికారులు చొరవ చూపాలని కోరారు. సమావేశంలో ఎస్ఐలు రంజిత్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, అరుణ, న్యాయవాది స్వరూప రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపడుచు వివాహానికి అండగా నిలిచిన అక్బర్ పాషా

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) జూన్ 07:**
మండలంలోని కుసంగి గ్రామ నిరుపేద వివాహానికి దనూర గ్రామానికి చెందిన అక్బర్ పాషా అండగా నిలుస్తూ శనివారం చేయుతనందించారు. కుసంగి గ్రామానికి చెందిన మహమ్మద్ ఆరిఫ్ కుమార్తె వివాహం ఈనెల 7వ తారీఖున జరగనుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు అక్బర్ బాషా ముందుకు వచ్చి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఆడపడుచు వివాహానికి అండగా నిలిచిన అక్బర్ పాషాను పలువురు అభినందించారు.ఆయనకు ఆరిఫ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దా

● జల సంరక్షణ మన సంరక్షణగా ముందుండాలి గ్రామస్తులందరూ
● సర్పంచ్ రాము యాదవ్

**మనోహరాబాద్, జోన్ జీరో సిక్స్ (ప్రజా జ్యోతి)**
నా గ్రామం స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతా జల సంరక్షణ మన సంరక్షణ గా గ్రామ ప్రజలు ముందుండాలని గ్రామ సర్పంచ్ నూకల రాము యాదవ్, అన్నారు. శనివారం గ్రామంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ రాము యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో తడి పొడి చెత్త ప్రతి ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని భూమిలోకి భూగర్భ జలాలు ఇంకుడు గుంతల ద్వారా ఎంతో ఉపయోగమని ఆయన తెలిపారు. రైతులు సేంద్రీయ పద్ధతిలో పంటలు సాగు చేసుకుంటే ఎంతో బాగుంటుందని ఆయన అన్నారు. రైతులు ఎక్కువగా ఫామ్ ఆయిల్ పంటలపై మొగ్గు



చూపాలని ప్రజలను ఉద్దేశించి గ్రామసభలో పలువురికి అవగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఏపిఎం ఆదినారాయణ, ఐకెపి సిసి కిషన్,,ఉప సర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులుఎల్ మే భాస్కర్, చింతల బాబు, చింతల రేణుక శేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతిని వేగవంతం చేయాలి

● షుగర్ ఫ్యాక్టరీలో అదనపు కలెక్టర్ తనిఖీ

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
నర్సాపూర్ పురపాలక పరిధిలోని షుగర్ ఫ్యాక్టరీలో జరుగుతున్న ధాన్యం దిగుమతి ప్రక్రియను అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. శనివారం ఆయన ఆర్డీవో రామకృష్ణ, తహసీల్దార్ కృష్ణతో కలిసి ఫ్యాక్టరీని సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యం లారీలను ఎక్కడా నిలిపివేయకుండా త్వరితగతిన దిగుమతి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్ష సూచనల నేపథ్యంలో ధాన్యం తడవకుండా మిల్లుల యాజమాన్యాలు, అధికారులు అప్రమత్తంగా ఉ



ండాలని అభిప్రాయపడ్డారు. అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, తూకాల్లో పారదర్శకత పాటించాలని సూచించారు. పరిశీలనలో పురపాలక, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్యాణలక్ష్మి

● ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ● 115 మందికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 06**
పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు చేస్తున్నట్లు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యు లు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.శనివారం చిన్న శంకరంపేట్ మండలంలో రాదేశాం ఫంక్షన్ హాల్‌లో మండలంలోని లబ్ధిదారులకు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మొత్తం 115 మంది లబ్ధిదారులకు రూ.1,05,12,480/- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్వయంగా





అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులందరూ ఈ సహాయాన్ని సద్వినియో గం చేసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్ర మంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో

# పనిచేయడానికి దరఖాస్తుల ఆహ్వానం

**కొండపాక జూన్ 6 (ప్రజా జ్యోతి ):-**
కుకునూరుపల్లి మండలంలోని పలు ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పనిచేయడానికి బోధకులు, ఆయాల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ బచ్చలి సత్తయ్య తెలిపారు. బోధకులుగా పనిచేయడం కోసం ఇంటర్ లేదా తత్సమాన అర్హత, పూర్వ ప్రాథమిక విద్య లేదా ప్రాథమిక విద్య కోర్సు చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు నెలకు 8000 గౌరవ వేతనం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆయాగా పనిచేయుటకు ఏడవ తరగతి ఉత్తీర్ణత గౌరవ వేతనం 6000 ఉంటుందని తెలిపారు. వయస్సు 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు .ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి ఐదు సంవత్సరాల సడలింపు. మాజీ సైనిక ఉద్యోగులకు మూడు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు తమ దరఖాస్తులను ఈ నెల 8 నుంచి 12 న సైదులు సాయంత్రం ఐదు గంటల లోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

# పక్షుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

● చెట్లు నాటి నీటి వనరులను కాపాడాలి
● పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అవసరం
● జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ (ప్రజాజ్యోతి )జూన్ 06 :**
ప్రకృతి పరిరక్షణ, పక్షుల సంరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బర్డ్ వాక్ కార్యక్రమం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం పోచారంలోని డిబిసిలో నిర్వహించబడే బర్డ్ వాక్‌లో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందితో చేపట్టిన ఈ కార్యక్రమంలో మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జో.జి పోచారంలోని డిబిసిలో నాలుగు కిలోమీటర్ల బర్డ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బర్డ్ వాక్ నిర్వహించడం జరిగిందన్నారు పోచారం ల్యాండ్‌స్కేప్ యొక్క గొప్ప పక్షి వైవిధ్యం మరియు సహజ వారసత్వం పట్ల ప్రశంసను ప్రోత్సహించడానికి, బర్డ్ వాక్ నిర్వహించామన్నారు.పోచారం జలాశయం , అభయారణ్యం చుట్టూ ఉన్న పోచారం ప్రాంతం, వలస నీటి పక్షులు, కొంగలు, ఐబిస్‌లు, బాతులు అనేక అటవీ ప్రాంతాలతో సహా విభిన్న పక్షి జీవనానికి ప్రసిద్ధి



చెందిందన్నారు. ఇది ఒక ముఖ్యమైన పక్షి వీక్షణ గమ్యస్థానంగా నిలుస్తుందనీ ప్రకృతి ప్రేమికులు, విద్యార్థులు, అధికారులు పాల్గొని వివిధ రకాల పక్షులను వీక్షించాలని , పక్షుల జీవన విధానం, వలస పక్షుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి ,పక్షుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెట్లు నాటడం, నీటి వనరులను కాపాడడం, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అవసరం అన్నారు, ప్రకృతిని దగ్గరగా ఆస్వాదిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడానికి బర్డ్ వాక్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ లు బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.







### మంత్రి గడ్డం వివేక్

# వెంకటస్వామికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

● వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంత్రుల నివాస సముదాయంలో ఆత్మీయ కలయిక

**దౌల్తాబాద్, జూన్ 6 (ప్రజా జ్యోతి)**
జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఆత్మీయ వాతావరణంలో శుభాకాంక్షల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. నాయకులు మంత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉ





ండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజాసేవలో మంత్రి మరింత ముందుకు వెళ్లాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పడాల రాములు, రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పేట సుధాకర్ గణేష్ పంచమి, యువజన నాయకులు జాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### మానవ హక్కుల పరిరక్షణ

# కమిటీ అధ్యక్షులుగా రాజు చారి

**సిద్దిపేట అర్బన్, జూన్ 6 (ప్రజాజ్యోతి):-**
మానవ హక్కుల పరిరక్షణ ఉమెన్ రైట్స్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామానికి చెందిన చెన్నోజి రాజు చారి మూడవసారి ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా రాజు చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మూడవసారి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.



# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

● ఓటర్ జాబితా సవరణపై అవగాహన ● ఎంపీడీవో అఫ్జలుదిన్

**దౌల్తాబాద్, జూన్ 06: ( ప్రజా జ్యోతి)**
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అఫ్జలుదిన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దౌల్తాబాద్, గోవిందా పూర్, కోనాయిపల్లి, ఉప్పర్ పల్లి, షేర్ పల్లి బందారం గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. వర్షాకాలానికి ముందు చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు, వ్యవసాయంలో పంటల వైవిధ్యం, ఓటర్ జాబితాల సమగ్ర






సవరణ, సాగునీటి సదుపాయాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ సభల ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొన్నారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలపై



అధికారులు ప్రత్యేకంగా చర్చించారు. మురుగు కాలువల శుభ్రత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, తాగునీటి వనరుల క్లోరినేషన్, దోమల నివారణ చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని అధికారులు తెలిపారు. సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్ డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చే పంటల ఎంపిక, నీటి వినియోగాన్ని తగ్గించే సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.
కొత్త ఓటర్ల నమోదు, ఇప్పటికే ఉన్న జాబితాలో తప్పుల సవరణ, పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా చేపట్టాలని అధికారులు తెలిపారు. ప్రజలు తమ



వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించారు. వానాకాల పంటలకు అవసరమైన సాగునీటి లభ్యత, కాలువలు--చెరువుల నిర్వహణ, నీటి పొదుపు పద్ధతులపై కూడా సభల్లో చర్చ జరిగింది. నీటి వనరుల సంరక్షణలో రైతులు, గ్రామ ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని అధికారులు



పిలుపునిచ్చారు. ఈ గ్రామ సభల్లో సర్పంచులు ముచ్చమర్రి అనురాధ రమేష్, పెరమండ్ల నర్సింలు, దాసు, జాంగిరవ్వ మల్లేశం, ఎంపీడీవో అఫ్జలోద్దిన్, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, ఏపీఎం మహిపాల్, ఎంపీఓ సయ్యద్ గఫూర్ ఖాద్రి, ఎంపీపీ సూపరింటెండెంట్ జైపాల్ రెడ్డి, ఏపీఓ రాజు తోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామాల ఉప సర్పంచులు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాఫర్‌పల్లి ప్రత్యేక గ్రామసభను సందర్శించిన జిల్లా కలెక్టర్

– ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక విజయవంతానికి ప్రజల భాగస్వామ్యం కీలకం





**పరిగి, జూన్ 06 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని జాఫర్‌పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. గ్రామసభ నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్, గ్రామస్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థులు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. గ్రామసభలో వర్షాకాల సన్నద్ధత, పారిశుధ్యం, మురుగు కాలువల పూడికతీత, వీధి దీపాల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, మొక్కల పెంపకం, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులు, త్రాగునీటి వసతులు, అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీఓ, ఎంపీఓ, ఎంఆర్వో తోపాటు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హాస్మత్‌పేట్‌లో విషాద కుటుంబానికి అండగా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





**బోయిన్ పల్లి, జూన్ 6. (ప్రజా జ్యోతి) :** అస్మత్‌పేట్ ఎస్సీ బస్తికి చెందిన ఆశా వర్కర్ ఆకుల స్వప్న భర్త ఆకుల కృష్ణ ఇటీవల కౌకూర్ చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన, ఆకుల కృష్ణ దంపతుల ఇద్దరు పిల్లల్లో కుమారుడి విద్యాభారాన్ని తన సొంత నిధులతో భరించి పదో తరగతి వరకు చదివిస్తానని హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ చూపిన ఈ మానవతా దృక్పథాన్ని స్థానికులు, ఆశా వర్కర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా వర్కర్లు సుమలత, సరిత, ఉమారాణి, మాధురి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఉన్న ప్రతి వ్యక్తి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

– అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ లో ఓటు మ్యాపింగ్ చేసుకోవాలి
– శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్
– శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ లో గ్రామసభ పాల్గొన్న తహసిల్దార్ అమర్ లింగం గౌడ్, సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్, సిఐ నరేందర్ రెడ్డి




**రాజేంద్రనగర్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** భూమి ఉన్న ప్రతి వ్యక్తి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్, సిఐ నరేందర్ రెడ్డి పాల్గొని రైతు రిజిస్ట్రీ,ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించారు. శంషాబాద్ తహసిల్దార్ గా అమర్ లింగం గౌడ్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న తొలిసారి పెద్ద షాపూర్ గ్రామానికి రావడంతో సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, పెట్టుబడి సహాయం ఇతర వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలు సకాలంలో అందాలంటే రైతులు తప్పనిసరి రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలన్నారు. ఒక గుంట భూమి ఉన్న రైతు కూడా రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ఫార్మర్ ఐడి పొందాలని సూచించారు. ఇంకా రైతు రిజిస్ట్రీ చేసుకుని రైతులందరూ త్వరితగతిన రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్–2026) కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు బిఎల్వోలు అవగాహన కల్పించాలన్నారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరు గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో మ్యాపింగ్ తప్పనిసరి చేసుకోవాలన్నారు. మ్యాపింగ్ చేసుకొని వారు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు బిఎల్వోలు చేస్తున్న ఎస్ఐఆర్ కు సహకరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు కోల్పోకుండా బిఎల్వోలు పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కృష్ణవేణి కిషోర్ గౌడ్, అంబికా శ్రీనివాస్ ముదిరాజ్, నిర్మల హనుమంత్ యాదవ్, చంద్రకాంత్ యాదవ్, పరమేశ్వరి పవన్, పూర్ణ కుమార్,కొమ్మగల్ల ఆనంద్, కొమ్మగల్ల సుమలత మల్లేష్, నవీన్ ముదిరాజ్, శాంతమ్మ యాదయ్య, బాలు గౌడ్, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





## సమాజ భద్రతకు ప్రజల భాగస్వామ్యం కీలకం : ఎమ్మెల్యే టీఆర్ఆర్











– పరిగిలో జిల్లాలోనే తొలి 'సురక్ష మిత్ర' కార్యక్రమం ప్రారంభం

**పరిగి, జూన్ 06 (ప్రజాజ్యోతి) :** సమాజ భద్రత తోపాటు శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. పరిగి పట్టణంలో నిర్వహించిన "సురక్ష మిత్ర" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తదితర అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా పరిగిలో ఈ కార్యక్రమం ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమం అమలుకు ప్రత్యేక కృషి చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ను అభినందించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ, ప్రజల భాగస్వామ్యంతోనే వాటి లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరుతాయని తెలిపారు. మహిళలు, విద్యార్థులు, చిన్నారుల భద్రత కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తమ పరిధిలో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించిన ఎమ్మెల్యే, కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఒక తల్లి విద్యావంతురాలైతే కుటుంబమంతా విద్యావంతమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి, మంచి విద్యను అభ్యసించి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, సమాజంలోని రుగ్మతలను తొలగించేందుకు యువత, మహిళలు, ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో భాగంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో జరిగే చిన్న చిన్న తప్పులను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, చిన్న పొరపాట్లు భవిష్యత్తులో పెద్ద సమస్యలుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, విద్యార్థులు అలాగే పట్టణ వాసులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతలో
# ప్రజల భాగస్వామ్యం కీలకం

– కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా
– పరిగిలో ప్రారంభమైన 'సురక్ష మిత్ర' కార్యక్రమం
– ప్రతి గ్రామం, వార్డులో వాలంటీర్లతో కమ్యూనిటీ పోలీసింగ్ బలోపేతం







**పరిగి, జూన్ 06 (ప్రజాజ్యోతి) :** మహిళలు, చిన్నారుల భద్రతను పటిష్టం చేయడంతో పాటు ప్రజా భాగస్వామ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా చేపట్టిన "సురక్ష మిత్ర" కార్యక్రమాన్ని పరిగిలో శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ మహిళలు, బాలల భద్రతకు "సురక్ష మిత్ర" కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తీసుకునే చర్యలకు ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం తోడైతేనే క్షేత్రస్థాయిలో ఆశించిన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో భద్రతా వ్యవస్థలను మరింత చేరువ చేయడంలో ఈ కార్యక్రమం కీలకంగా మారుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, ప్రతి వార్డులో సురక్ష మిత్ర వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో భద్రతా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. మహిళల భద్రత, బాలల రక్షణ, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, మాదకద్రవ్యాల నిర్మూలన వంటి అంశాలపై సురక్ష మిత్రలు పోలీసులకు వారధిగా పనిచేస్తారని తెలిపారు. ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలపై తక్షణ స్పందన అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సురక్ష మిత్ర వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు ఉత్తమంగా పనిచేసే వారికి జిల్లా స్థాయిలో అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని వెల్లడించారు. పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సురక్ష మిత్ర అధికారిక లోగోను ఆవిష్కరించి ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, డీపీఓ జయసుధ, మున్సిపల్ వైస్ చైర్మన్ కమల్ నాయక్, ఏఎంసీ చైర్మన్ పరశురామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్, ఎస్‌డీపీఓ శ్రీనివాస్, ఎంపీడీఓ హరిప్రియ రెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వరి, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, స్వచ్ఛంద కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సదస్సులు





– ఏ సమస్య వచ్చిన పరిష్కరించే ప్రణాళిక చేయాలి
– ఎంపీడీవో విశ్వప్రసాద్ – పిఆర్ ఏఈ నందిని రెడ్డి

**తాండూరు జూన్ 6 ప్రజా జ్యోతి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా తలపెట్టిన ప్రజా సదస్సులో ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు అందుబాటులో ఉంటారని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ నందిని రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు పేర్కొన్నారు. శనివారం రోజు అల్లాపూర్ సర్పంచ్ చెన్నప్ప, ఐనెల్లి సర్పంచ్ గోవింద్, మిట్టబాస్పల్లి సర్పంచ్ సునందమ్మ, గుంతబాస్పల్లి సర్పంచ్ ఈడ్గి సరితా, కోటబాస్పల్లి సర్పంచ్ స్వరూప రెడ్డి, కొత్లా పూర్ సర్పంచ్ చెంద్రకళ, గ్రామాలకు చెందిన సర్పంచుల ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశాలలో పలువురు అధికారులు సర్పంచ్లు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరడంతో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈ వేదికలు ఎంతగానో ఉపయోగప డతాయని చెప్పారు. అదేవిధంగా ప్రస్తుత వర్షాకాలంలో విద్యుత్తు అంతరాయంపై ఏదైనా సమస్య ఎదురైతే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని గుర్తు చేశారు. గ్రామంలో బాల్యవివాహాలు, మహిళలు,చిన్న పిల్లల పైన ఏమైనా సంఘటనలు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆరుఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అల్లాపూర్ ఉప సర్పంచ్ శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి,అమృతయ్య గౌడ్, వెంకట య్య, తదితరులు ఉన్నారు.

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

– ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారుల ప్రమాదంగా ఉండాలి – రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
– మైలార్దేవుపల్లి డివిజన్ బృందావన్ కాలనీలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
– ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాలనీలో పర్యటిస్తూ నేరుగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు







**రాజేంద్రనగర్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :** పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ జోన్ మైలార్దేవుపల్లి బృందావని కాలనీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటిస్తూ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా మరియు వీధి దీపాల పరిస్థితి పై ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఆరా తీశారు. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విన్న ఆయన అక్కడికక్కడే అధికారులకు కీలకమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనపై తక్షణమే దృష్టి సారించాలని ఎమ్మెల్యే ఎమ్మెల్యే సూచించారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందించాలన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కారమే మా ప్రాధాన్యత అన్నారు. కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతుల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదు అన్నారు. అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, జలమండలి అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మాజీ కార్పొరేటర్ ప్రేమ దాస్ గౌడ్, సరికొండ వెంకటేష్, ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, రాము గౌడ్, స్థానికులు, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న చీఫ్ విప్ పట్నం మహేందర్



**బషీరాబాద్ జూన్ 06 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలం మర్పల్లి గ్రామశివరిలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం, బుగ్గ రామేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారిని దర్శనం చేసుకున్న పట్నం మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని. రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఆధ్యాత్మిక కేంద్రాలు అభివృద్ధి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనోహర్ రావు (అడ్వకేట్), రాష్ట్ర పిసిసి ప్రచార కోఆర్డినేటర్ కర్ణం పురుషోత్తం రావు, నీలపల్లి సుధాకర్ రెడ్డి, మర్పల్లి సర్పంచ్ నరేష్, పర్వత్ పల్లి వెంకటయ్య, మాజీ ఎంపిటిసి రాజు, మాజీ సర్పంచ్ బసంత్, చందర్ రెడ్డి, గొట్టిగా శ్రీనివాసరెడ్డి, యువ నాయకులు, బిర్కెట్ రఘు, అగ్గనూరు సాంకేత్, సిద్దు, అయ్యారవి, గౌతమ్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సారు మాకు పింఛన్ ఇప్పించండి!



**బషీరాబాద్ జూన్ 06 ప్రజా జ్యోతి :** సారు మాకు పింఛన్ ఇప్పించండి అంటూ కొందరు వృద్ధులు శనివారం బషీరాబాద్ ఎంపీడీవో సంపత్ కుమార్‌కు వేడుకున్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వెనుక ఉన్న జయంతి కాలానికి చెందిన బుడగ జంగం వృద్ధులు దాసరి చంద్రమ్మ, దాసరి సాయమ్మ, ఆశమ్మ తదితరులు ఎంపీడీవో కార్యాలయానికి సందర్శించి తమ సమస్యను ఎంపీడీవో కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తమకు వృద్ధాప్య పింఛను వచ్చేదని ప్రస్తుతం పించిని నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం వివిధ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎవరు స్పందించడం లేదని తెలిపారు. ఒక కార్యాలయం నుంచి మరొక కార్యాలయానికి వెళ్లాలని చెబుతున్నారు తమకు పించిని మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. వృద్ధుల వినతిని ఆలకించిన ఎంపీడీవో సంబంధిత అధికారులకు సంప్రదించాలని సూచించి పక్క గదిలో ఉన్న అధికారిని కలిసి వివరాలు తెలియజేయాలని వారిని పంపించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

– మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి



**కేశంపేట జూన్ 6 ప్రజా జ్యోతి :** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన మారెడు వెంకటమ్మ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సాయని గ్రామ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డుసభ్యులు చంద్రయ్య, నాయకులు వెంకట్ రెడ్డి, దిద్దెల జంగయ్య, బద్క మల్లయ్య, అజహర్, మద్దెల శేఖర్, ప్రవీణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారా క్రీడాకారునికి హోప్ ఫౌండేషన్ ప్రోత్సాహం



**శేరిలింగంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి):** మంచిర్యాలకు చెందిన పారా క్రీడాకారుడు రవికిరణ్ కు హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ రూ 10,000 నగదు ప్రోత్సాహకంను శనివారం హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో అందచేశారు. జపాన్ దేశంలో ఆక్టోబర్ నెలలో నిర్వహించే పారా ఏషియన్ గేమ్స్ లో రవికిరణ్ లాంగ్ జంప్ క్రీడలో తన ప్రతిభను చాటునున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో శిక్షణ పోందుతున్న రవికిరణ్ పారా క్రీడల్లో రాణించాలని హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్,విష్ణుమూర్తి,ఆవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో షర్మిల

కరీంనగర్ బ్యూరో, జూన్ 7( ప్రజాజ్యోతి )
కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన షర్మిల శనివారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షర్మిల జిల్లా కలెక్టర్‌కు పూల



మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కాగా, షర్మిల శనివారం కరీంనగర్ ఆర్డీవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మద్దుల గోపాల్ రెడ్డి,

### తక్షణ సహాయం కింద 5000 రూపాయలు అందజేత,

ఎండపల్లి, జూన్ 06 ప్రజా జ్యోతి
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి కూడలి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చర్లపల్లి కి చెందిన పత్తిపాక మునిలత మృతి చెందిన విషయం విదితమే,కాగా స్థానికుల ద్వారా



విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు , మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి శనివారం రోజున వారి స్వగ్రామానికి వెళ్ళి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, తక్షణ సహాయం కింద 5000 రూపాయలు అందించి అండగా నిలిచారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ కలెక్టర్ చిత్ర మిశ్రా

మల్యాల,జూన్ 6, ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.అనంతరం శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచారి కపిందర్ ,ఉప ప్రధాన



అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించి, స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు చంద్ర శేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, ఏఎస్ఐ రమణారెడ్డి పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం..

కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 7( ప్రజాజ్యోతి )
అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న అన్నారు.కరీంనగర్ నగరంలోని కె.ఈ.ఎస్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన 11వ వార్డు సభలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 11 డివిజన్ తో పాటు పలు వార్డు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను పారదర్శకంగా



అందిస్తున్నదన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, వైద్య సేవలు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు.మహిళల ఆర్థిక సాధికారత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నారని చెప్పారు. మహిళల అభ్యున్నతి ద్వారానే కుటుంబాలు, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు కరీంనగర్ నగర అభివృద్ధిపైనా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని ఆకుల నరసన్న తెలిపారు. నగరంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల కోసం భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ వార్డు సభలో 11వ డివిజన్‌కు చెందిన ప్రజలు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పచ్చదనం, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

కరీంనగర్ బ్యూరో, జూన్ 7( ప్రజాజ్యోతి )
పచ్చదనం , పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని.. గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలం





బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు, ఓ నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు , వసతులను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నిబంధనల మేరకు చెత్త నిర్వహణ చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్, బడిబాట గురించి వివరించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు జాబితా, మ్యాపింగ్ ప్రక్రియ గురించి వివరించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శివాజీ జీవితం, యువతకు స్ఫూర్తి,

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్,

### కొత్తపేటలో ఘనంగా శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

ఎండపల్లి, జూన్ 06, ప్రజా జ్యోతి
శివాజీ జీవితం, యువతకు స్ఫూర్తి,అని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్, పేర్కొన్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం





కొత్తపేట గ్రామంలో శనివారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. చత్రపతి శివాజీ విగ్రహాన్ని మహరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.శివాజీ జీవితం, ఆయన చేసిన ధర్మపరమైన పోరాటాలు, ప్రజల స్వేచ్ఛ కోసం సాగించిన యుద్ధాలు స్ఫూర్తిదాయకం అని, ధర్మం న్యాయం స్వాభిమానంతో పాలన చేసిన శివాజీ జీవితం నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఇలాంటి మహానుభావుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,పిసిసి కార్యవర్గ సభ్యులు తాజా మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి,అఖిల భారత యాదవ సంఘాల యువజన కార్యదర్శి ఎలుక రాజు యాదవ్, ప్రజా ప్రతినిధులు ,బిజెపి మండల అధ్యక్షుడు,రావు హనుమంత రావు చత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు,గ్రామస్తులు, యువత పాల్గొన్నారు,

## గ్రామ ప్రగతికి ప్రత్యేక గ్రామ సభలు దోహదం

### -ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామ సభల నిర్వహణ...

గంభీరావుపేట జూన్ 6 (ప్రజా జ్యోతి);
గ్రామ ప్రగతి, అభివృద్ధిపై చర్చించుకోవడానికి ప్రత్యేక గ్రామ సభలు దోహద పడతాయని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కార్యాచరణ, ప్రణాళిక రూపొందించవచ్చని గంభీరావుపేట తహసిల్దార్ మారుతి రెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గంభీరావుపేట మండలం లోని పలుగ్రామంలో గ్రామ సర్పంచులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలకు మండలంలోని పలువురు అధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు అధికారులు మాట్లాడుతూ,ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్–అలైవ్ తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.తమ మండల, గ్రామాల్లో ఉన్న అధికారులు శాఖల వారీగా ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారు అనే విషయాలపై సంపూర్ణ అవగాహన ప్రజలు కలిగి ఉండాలని అన్నారు. వర్షాకాల సన్నద్ధతపై అధికారులు సూచించిన విషయాలను ప్రజలు పాటించాలని తాసిల్దార్ అన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయడం గ్రామ పంచాయితీ బాధ్యత అని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ – 2026 పై ప్రజలు ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయితీ వాహనానికి అందించాలని అన్నారు.,తాగునీటి సరఫరాకు సంబంధించి క్రమం తప్పకుండా నీటి ట్యాంకులను బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛమైన నీటి సరఫరా అందించే బాధ్యత అధికారులపై ఉంటుందని, నీటి సరఫరా, నిర్వహణ సక్రమంగా లేకపోతే ప్రజలు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పంటల వైవిధ్యంపై రైతులు వ్యవసాయ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలని, ఎల్నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు కలగకుండా ఉంటుందని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పత్తి, తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఈ సంవత్సరం సన్న రకం వడ్లు పండించాలని అన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓ లకు ప్రజలు సహకరించాలని తాసిల్దార్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శాల మేరకు ఈ ఈ నెల 25 వ తేదీ నుండి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఎంపీఓ సుధాకర్, వివిధ గ్రామాల సర్పంచులు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్, నాగంపేట సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి, ముస్తఫా నగర్ సర్పంచ్ బండ సుకన్య దేవయ్య, మండల వైద్యాధికారి అభినయ్, ఏపీఎం అరుణ, తోపాటు గ్రామ సమైక్య జిల్లా అధ్యక్షురాలు భాగ్య, వివిధ గ్రామాల ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు సిఏలు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు





## మొలంగూర్‌లో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ జ్యూస్ పంపిణీ,

శంకరపట్నం:జూన్6 (ప్రజా జ్యోతి)
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో ఎండ వేడి తీవ్రత దృష్ట్యా మొలంగూర్ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ ఓఆర్ఎస్ జ్యూస్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. శనివారం గ్రామ శివారులోని పొలంలో పనిచేస్తున్న సుమారు 50,మంది కూలీలకు సర్పంచ్ స్వయంగా వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీలు డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఈ చర్య చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండలు మండిపోతున్నాయి. కూలీలు కష్టపడి పనిచేస్తున్నారు. వారి ఆరోగ్యం మనకు ముఖ్యం. అందుకే ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చి కనీస ఉపశమనం కలిగిస్తున్నాం. ప్రతి కూలీ నీళ్లు ఎక్కువగా తాగుతూ, తలకు గుడ్డ కట్టుకుని పనిచేయాలి అని సూచించారు.
కూలీలు సర్పంచ్ చొరవను అభినందించారు. సర్పంచ్ గారు మా బాధ తెలుసుకొని జ్యూస్ ఇచ్చారు. ఎండ వేడి తగ్గింది. మాకు ఇలాంటి నాయకులు ఉండడం మా అదృష్టం అని కూలీలు హర్షం వ్యక్తం చేశారు.



## కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల,జూన్ 6, ప్రజా జ్యోతి :
కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ నెలలో పాఠశాలలకు సెలవులు ముగుస్తున్న తరుణంలో భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడానికి బారులు తీరుతున్నారు. భక్తులు శనివారం స్వామి వారిని



అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.తెల్లవారుజామున కోనేరు లో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే క్షేత్రపాలకుడైన శ్రీ బేతలస్వామి వారిని కూడా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి సుమారు 20 వేల మంది భక్తులు విచ్చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించారు. ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

మల్యాల,జూన్ 6,ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆంజనేయస్వామి వారిని ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.



ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము ,ముఖ్య అర్చకులు జితేందర్ ,పవన్ లు వేదోక్త మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి ఇంద్రకరణ్ రెడ్డి కి శేషవస్త్రంతో సత్కరించారు.ఈ సందర్భంగా అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, కొండగట్టు ఆంజనేయస్వామి వారి క్షేత్రం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రైతులు, యువత అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సునీల్ ,చంద్ర శేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుపై సీఎం, మంత్రికి న్యాయవాదుల కృతజ్ఞతలు

ధర్మారం,జూన్6(ప్రజాజ్యోతి న్యూస్):
తెలంగాణ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయడంతో న్యాయవాదుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నంది మేడారం కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు ధర్మపురి క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా నంది మేడారం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి మాట్లాడుతూ,న్యాయవాదుల భద్రత,గౌరవ పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన



అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ చట్టం అమలుతో న్యాయవాదులు ఎటువంటి భయాందోళనలు లేకుండా తమ వృత్తి బాధ్యతలను నిర్వర్తించేందుకు మరింత భరోసా కలుగుతుందని అన్నారు.న్యాయ వ్యవస్థ బలోపేతానికి ఈ చట్టం కీలకంగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు న్యాయవాదులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంది మేడారం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి,ప్రధాన కార్యదర్శి బొట్ల లక్ష్మీనరసయ్య,జాయింట్ సెక్రటరీ ఆకారి రాజేశం, ట్రెజరర్ నూనె సత్యనారాయణ,సీనియర్ అడ్వకేట్ నారా అశోక్ రెడ్డి, ఐఎల్‌పీఏ జిల్లా జాయింట్ సెక్రటరీ జాజాల రమేష్, న్యాయవాదులు కలమడుగు హరిప్రసాద్, అవునూరి ఊర్మిళ,సిద్దిని బాలలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

ఇల్లందకుంట, జూన్ 6(ప్రజాజ్యోతి):
మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని వి. వేదశ్రీ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైంది. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ డి. అయిలయ్య తెలిపారు. గత ఏడాది నవంబర్‌లో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో వేదశ్రీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆమె పేరు చోటు చేసుకుందని తెలిపారు. దీంతో వేదశ్రీకి 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం రూ.12 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందనుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# రైతులను విస్మరిస్తున్న మోడీ



**కారేపల్లి, జూన్ 6, ప్రజా జ్యోతి:** అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, జూన్ 6న సింగరేణి మండల డిప్యూటీ తహసిల్దార్ కి సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్ ప్రారంభంలో రాష్ట్రంలో ఎల్ ని నో ప్రభావంతో ఏ ఏ ప్రాంతాలలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయో వాతావరణ శాఖ ప్రకటించింది. వ్యవసాయానికి మూలం విత్తనం. లేనిదే వ్యవసాయం లేదు. వ్యవసాయ ఆధారిత ఆయా ప్రాంతాలకు రైతాంగానికి సరిపడినన్ని పూర్తి సబ్సిడీపై ఏ ఏ విత్తనాలు అవసరాన్ని బట్టి ఇవ్వాలి. రాష్ట్రంలో7.46 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం కాగా కేవలం 1.62 లక్షల క్వింటాళ్లు సబ్సిడీపై సరఫరా చేస్తుంది. హైబ్రిడ్ జొన్న, మొక్కజొన్న, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, సెనగ, వేరుశెనగ, నువ్వులు, మినుము, కందులు, సబ్సిడీపై అందించాల్సి ఉండగా పూర్తిస్థాయిలో అందడం లేదు. ఏజెన్సీ ప్రాంతాలలో 90 శాతం సబ్సిడీపై ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ సింగరేణి, కామేపల్లి మండలాల్లో రైతులందరికీ సబ్సిడీపై ఇవ్వడానికి అన్ని రకాల విత్తనాలు ఇవ్వాలని ఏ యు కె ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు పుల్లకాని సత్తిరెడ్డి. అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వడ్డే వెంకటేశ్వర్లు, అఖిలభారత ఐక్య రైతు మండల కమిటీ సభ్యులు బాల్ బి. బాలు నాయక్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యుడు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన సౌకర్యాలు: భాగ్యలక్ష్మి

– కాలేజి బాటలో బాలికల కళాశాల.. ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి



**సత్తుపల్లి జూన్06(ప్రజా జ్యోతి)** పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సత్తుపల్లి విద్యార్థినీలు, అధ్యాపకులు ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కాలేజి బాట కార్యక్రమం శనివారం నిర్వహించినారు. ఈ కార్యక్రమం జలగం నగర్, గాంధి నగర్, ద్వారకాపూర్ కాలనీలో నిర్వహించి ప్రభుత్వ కళాశాలలో చదివితే వచ్చే ఉచిత సౌకర్యాలు గురించి విద్యార్థులకు తల్లి తండ్రులకు తెలియజేశారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులుచే విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉదయంఅల్పాహారం, మధ్యాహ్నం భోజనం, డిజిటల్ క్లాస్ రూమ్స్, సైన్స్ విద్యార్థులకు యం సెట్ ఫిజిక్స్ వాలా క్లాసులు,ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ క్లాసులు, ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఫ్రీ ఇంజినిరింగ్ సీటు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ప్రమీల, వనజ రాణి, కల్పన, సత్యనారాయణ, కృష్ణవే ణి, రామారావు, రాణి, శ్వేత, శిరోమణి, సమ్మక్క, వెంకటేశ్వరావు, సౌజన్య, సీత పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా
# ఉంచడం మనందరి బాధ్యత

– మండల పరిషత్ అధికారిని మహ్మద్ పర్వీన్ కైసర్



**చింతకాని జూన్ 06 ప్రజాజ్యోతి :** మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతని చింతకాని మండల పరిషత్ అధికారిని మహ్మద్ పర్వీన్ కైసర్ పేర్కొన్నారు.. శనివారం నాడు నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ నారగాని రాంబాయి అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామ సభకు హాజరై ఆమె ప్రసంగించారు.. ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణ నియమాలు యధావిధిగా,తప్పకుండా పాటించాలని,వర్షా కాలం నేపధ్యంలో గ్రామంలో డెంగ్యూ,మలేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామ సభకు హాజరైన వివిధ శాఖల అధికారులు తమ యొక్క డిపార్ట్మెంట్ వారీగా నివేదికలను గ్రామ సభలో ప్రజల ముందు ఉంచడం...అధికారులు ప్రజల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ గ్రామ సభలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు,గ్రామ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ బి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ జెఈ మహేష్,కరెంట్ ఏ ఇ సాయిశ్రీధర్, లైన్ ఇన్స్పెక్టర్ సూర్యమోహన్, పోలీసు కానిస్టేబుల్ దుర్గారావు,ఐకెపి సీసీ భాస్కర్,గ్రామ పాలనా అధికారులు, షేక్ జాన్ పాషా, ఉద్దండు, విష్ణు నారాయణ, ఎఎన్ ఎం సుజాత, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, ఆలస్యం రవి, సామినేని అప్పారావు, కంభం వీరభద్రం, వార్డు సభ్యులు అన్నెపోగు రవి, గురిజాల జయకుమార్, గంధం ఇందిర, మాఘం వెంకటేశ్వర్లు, చెట్టిపోగు నరేష్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిభ కనపరిచిన
# ప్రజాజ్యోతి విలేకరులకు ఘన సన్మానం





**ఖమ్మం జూన్ 06 ప్రతినిధి** ప్రజా జ్యోతి దినపత్రికలో అంకితభావంతో పనిచేస్తున్న విలేకరులను శనివారం ఖమ్మం జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా విలేకరుల తో సమావేశం ఏర్పాటు చేశారు. మండల స్థాయిల్లో విలేకరులుగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఎలాంటి అవాంఛనీయ చర్యలకు తావివ్వకుండా ప్రజాపక్షాన పనిచేస్తున్నందుకు గాను వారిని ఈ సందర్భంగా అభినందించారు. సమాజంలో మంచి భావాలను పెంపొందిస్తూ, ప్రజలతో మమేకమై నిరంతరం ప్రజల సమస్యలపై వార్తలు రాస్తున్న విలేకరుల సేవలను జిల్లా బ్యూరో కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా కారేపల్లి మండల రిపోర్టర్ తేళ్ల శ్రీనివాసరావు, సత్తుపల్లి మండల రిపోర్టర్ పూరేటి శ్రీనివాసరావులను జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను (మెమొంటో) అందజేశారు. జర్నలిజం విలువలను కాపాడుతూ, నిష్పక్షపాతంగా వార్తలు అందిస్తున్న విలేకరులు ఇలాగే తమ ప్రస్థానాన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. పత్రికా బ్యూరో చేతుల మీదుగా సన్మానం అందుకోవడం పట్ల విలేకరులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని మంచి వార్తలతో ప్రజా జ్యోతి పత్రిక ప్రతిష్టను పెంచుతామని, పలువురు విలేకరులకు ఆదర్శంగా నిలుస్తామని ఆనందం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**కారేపల్లి, జూన్ 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన గోగ్గేలా నాగరాజు ఇటీవల అనారోగ్యం తో మరణించారు. వారి దశదిన కార్యక్రమం నకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మిరాజు ఆధ్వర్యం లో శనివారం స్థానిక నాయకులు ఆ బాధిత కుటుంబానికి 50 కేజీ ల బియ్యన్ని వితరణ చేశారు, ఈ కార్యక్రమం లో కోమాట్లగూడెం సర్పంచ్ కె . జయసుధ,గుగులోత్ రాజు, బోడ సెత్రం,గుంపిడి నాగేశ్వరావు, రెడ్డబోయిన జగ్గయ్య,, భూక్యా మాన్సింగ్, కాటయ్య, తదితరులు పాల్గొన్నరు.



# స్మార్ట్ ఆరోగ్యం!





**ఇల్లందు, జూన్ 6, ప్రజాజ్యోతి:** నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ తప్పని సరైంది. అర చేతిలో అద్భుతాలను సృష్టించే వస్తువు స్మార్ట్ ఫోన్... నిత్యం ప్రతి ఒక్కరూ ఫోన్లో కొన్ని గంటలు సమయాన్ని గడువుతుంటారు. అందులో అన్ని రకాల యాప్ లు అందుబాటులో ఉంటాయి. వాటి ద్వారా తమ ఫిట్ నెస్ కాపాడుకుంటూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు. అలాగే వాటిని పాటించడంలో మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం ఉంది. అటువంటి కొన్ని యాప్ లపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం...



**డైలీ యోగా..**
ఈ యాప్ లో ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఫిట్ నెస్ పొందడం ఎలాగో సూచిస్తుంది. యోగా ఆసనాలు, వాటి వలన కలిగే ప్రయోజనాలు, అధిక బరువు తగ్గడం, పెరగడం వంటివి తెలుసుకోవచ్చు. 200లకు పైగా యోగాసనాలను వీడియో రూపంలో అందిస్తుంది. ఆన్ లైన్లోనే ప్రత్యేక కోచ్ మెడిటేషన్ వివరిస్తారు. మన ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు యాప్ రికార్డు చేస్తుంది..

- మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంట్లోనే యోగా
- వైద్యుల సలహాలు లేకుండానే స్మార్ట్ ఫోన్ యాప్ సేవలు!
- ఎక్కడైనా ఎప్పుడైనా స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే చాలు

**లాస్ ఇట్..**
అధిక బరువు తగ్గించుకునే వారికి ఈ యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. యాప్ లో మన వివరాలను నమోదు చేయగానే బరువు తగ్గడానికి సలహాలు, సూచనలను సూచిస్తుంది. ఎన్ని రోజులలో ఎంత బరువు తగ్గించుకోవచ్చో, రోజుకి ఎన్ని క్యాలరీలు ఖర్చు చేసుకోవాలన్న విషయాలను వివరిస్తుంది. ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలో తెలుపుతుంది.

**సైఫ్ట్ ట్రాకర్..**
మనం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో చేసే వాకింగ్, రన్నింగ్ ను లెక్కకడుతుంది. ఎంత దూరం నడిచారో.. ఎన్ని అడుగులు వేసారో తెలుస్తుంది. శరీరంలో ఖర్చు అయిన క్యాలరీలు, తగ్గిన బరువు వంటి వాటిని పూర్తిగా లెక్కించి యాప్ లో చూపిస్తుంది. మనం ప్రత్యేకంగా యాప్ లో ఎంత దూరం పరిగెత్తాలో, సమయం, ఎన్ని అడుగులు వెయ్యాలో లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని పూర్తి చేసుకోవచ్చు. మన ఆరోగ్యానికి అనుగుణంగా యాప్ లో సెట్టింగ్స్ చేసుకోవచ్చు.

**వెయిట్ ఫిట్..**
ఈ యాప్ లో మనం ప్రతి రోజు తీసుకునే ఆహారాన్ని నమోదు చేయగానే మన బరువు, ఉండాల్సిన బరువును సూచిస్తుంది. అందులో సూచించే దాన్ని బట్టి బరువు తగ్గాలో, పెరగాలో తెలుసుకొని అందుకు అనుగుణంగా ఆహార అలవాట్లను మార్చుకోవచ్చు. అలాగే మన ఆరోగ్యానికి అవసరమైన డైట్ ప్లాన్ ను సూచిస్తుంది. ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలో తెలుసుకోవచ్చు.

**హెల్తీ ఫ్లైమి..**
ఈ యాప్ మనం తీసుకునే ఆహారంలో మనకు అందుతున్న క్యాలరీలు, కొవ్వు వంటి వాటిని తెలుపుతుంది. దీంతో మనం తీసుకునే ఆహారాన్ని తగ్గించడం, అవసరం లేని ఆహారాన్ని వదిలివేయడం చేయవచ్చు. మనం తీసుకుంటున్న ఆహారాన్ని యాప్ లో నమోదు చేస్తే ఎంత తిన్నది.. తిన్న దాంట్లో మనకు అందుతున్న పోషకాలు, క్యాలరీలను వివరిస్తుంది. వాటి సూచనల మేరకు ఆహారంలో మార్పులు చేసుకోవచ్చు. ఏది ఏమైనా స్మార్ట్ ఫోన్ యాప్ ల ద్వారా వైద్యుల సలహాలు, సూచనలు లేకుండా యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుంది.

# ప్రతిఒక్కరు తమ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి
- మొక్కల పెంపకం మనందరి సమాజిక భాధ్యత
- పల్లె ప్రాంతాలలో రైతులు అంతా అంతర మార్పిడి పంటలపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే





**ఇల్లందు, జూన్ 6, ప్రజాజ్యోతి:** ప్రతి ఒక్కరు తమ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం ఇల్లందు మున్సిపాలిటి పరిధిలోని 7, 8, 9, 12 వార్డులు, మండలంలోని చల్ల సముద్రం గ్రామ పంచాయతీలో జరిగిన వార్డు, గ్రామ సభలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మొక్కల ను పెంపకం మనందరి సమాజిక భాధ్యత అని పేర్కొన్నారు. పల్లె ప్రాంతాలలో రైతులు అంతా అంతర మార్పిడి పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. పట్టణ, పల్లె ప్రాంతాలలో అధికారులు మీకు అందుబాటులో ఉంటారని, మనందరం శుభ్రతను పటిస్తేనే అంటువ్యాధులను జయించగలమన్నారు. ప్రతి ప్రాంతం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆశీసులతో ఏర్పడిన ఈ ప్రభుత్వం, ప్రతి పథకంలో ప్రధానంగా మహిళలకు పెద్ద పీట వేస్తుందని, వారి పేరు మీదుగనే పథకాలు ఇస్తుందని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి అప్పుల పాలు చేసి పోతే, ఈ ప్రభుత్వం అప్పులు అసలు, వడ్డీలు చెల్లిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లతో మరెన్నో పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లను మరో 4 విడతల్లో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కాని మన ప్రభుత్వంలో రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా సంక్షేమ పథకాలు అందని అర్హులైన లబ్ధిదారులు ఉంటే ఇప్పుడు జరిగే సభలలో అర్జీ పెట్టుకుంటే మంజూరు భాధ్యత ప్రజా ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. మన ప్రాంతాలలో ఓటర్ ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతుందని, ఒకే ఇంట్లో ఓట్లు వేరు వేరు బూత్ లలో ఉంటే మార్పించుకోవాలని, దగ్గర కేంద్రాలలో వచ్చేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, మున్సిపల్ కమీషనర్ ఎస్ సందీప్, మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, యంపిడిఓ దన్ సింగ్, మున్సిపల్ మేనేజర్ ఇందూరి శ్రీనివాస్, ఇల్లందు పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భోళ్ళ సూర్యం, మండల రాము, కౌన్సిలర్లు గోపగాని రాజు గౌడ్, రేఖ స్వరూప రవి శంకర్, గందె పద్మ సదానందం, రంప రమ్య జాన్సన్, చిల్లా విజయ భారతి, సైదుమియా, కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, హసీనా, పర్రె స్వర్ణలత శ్రీను, చల్లసముద్రం సర్పంచ్ యేపే శంకర్, పట్టణ మహిళ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, నాయకులు తాటి భిక్షం, జానీ పాషా, కాకటి భార్గవ్, ఉల్లింగ సతిష్, మునావర్, పెద్దినేని హరినాధ్ బాబు, ఇమామ్, రాకేష్, వ్యవసాయ, వైద్య, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించాలి

– పెసర విత్తనాలు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ రమణయ్య



**నేలకొండపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి:** రైతులు పంట మార్పిడి విధానంతో అధిక దిగుబడులు సాధించాలని నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య సూచించారు. నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మంజూరైన 10 క్వింటాల పెసర విత్తనాలను శనివారం చైర్మన్ రమణయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సీజన్ కు అనుకూలమైన పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. సోసైటీ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలు అందించినట్లు పేర్కొన్నారు. కిలో రూ.136 చొప్పున, 4 కిలోల పెసర విత్తనాల సంచి రూ.544 లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. సోసైటీ పరిధిలోని రైతులకు అవసరమైన విత్తనాలు. ఎరువులు అందించనున్నట్లు తెలిపారు. సోసైటీ ని జిల్లాలోనే ఆదర్శంగా ఉండేలా పాలకవర్గం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రైతులు విత్తనాలు ను పొంది...పంటలో మేలు దిగుబడులు సాధించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, కనపర్తి నాగేందర్, డైరెక్టర్ నున్నా అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ లాంచ్
# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఇల్లందు, జూన్ 6, ప్రజాజ్యోతి:** ఈనెల 8న కొత్తగూడెం క్లబ్ లో రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ లాంచ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కోరారు. శనివారం స్థానిక విలేకరులతో



మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించాలనే లక్ష్యంతో కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చక్రవర్తి ఈ – క్లాస్ రూమ్ భాగస్వామ్యంతో రూపొందించిన రాకేష్ రెడ్డి ఈ-క్లాసేస్యాప్ లాంచ్ చేయడం జరుగుతుందన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఒక గొప్ప అవకాశమన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన కోర్సులు, స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 96760 16807 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

## సర్పంచ్ నారగాని
# రాంబాయి కృషితో విద్యుత్ మీటర్ ఏర్పాటు



**చింతకాని జూన్ 06 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని నాగులవంచ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రంలోని సర్పంచ్ నారగని రాంబాయి కృషితో విద్యుత్ అధికారులతో మాట్లాడి అంగన్వాడి కేంద్రంలోకి విద్యుత్ మీటర్ ను ఏర్పాటు చేశారు.గ్రామ అభివృద్ధి పట్ల నిబద్ధతతో,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు విద్యుత్ మీటర్ ఏర్పాటు చేశామని వారు తెలిపారు.అనంతరం అంగనవాడి టీచర్ చంద్రకళ మాట్లాడుతూ మాకు విద్యుత్ మీటర్ కొరకు సహకరించిన సర్పంచ్ గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. తెలిపి వారి ఔదార్యం వల్ల పాఠశాలలో విద్యా వాతావరణం మరింత మెరుగుపడి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. విద్యాభివృద్ధికి అండగా నిలుస్తున్న సర్పంచ్ గారి సేవలు గ్రామ ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలుస్తాయి అని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గురిజాల జయకుమార్, అంగన్వాడి టీచర్ చంద్రకళ, ఆయా నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వసతులు
# మెరుగుపర్చాలని ఎమ్మెల్యేకు వినతి



**ఇల్లందు, జూన్ 6, ప్రజాజ్యోతి:** మండలంలోని ముత్తారపుకట్ట పాఠశాలలో తరగతి గదులు స్లాబ్, ఫ్లోరింగ్, కిటికీలు, వంటగది, మూత్రశాలలు, నూతన మరుగు దొడ్డి, మూత్రశాలలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబ్బాకుల రవి, పిఏసిఎస్ డైరెక్టర్ కిన్నెర నర్సయ్య లు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో వసతులు మెరుగుపర్చడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని కబ్బాకుల రవి, కిన్నెర నర్సయ్య తెలిపారు.

## మన గల్లీ - మన బాధ్యత..

★ 27వ వార్డులో స్వచ్ఛత కోసం కౌన్సిలర్ పిలుపు

జహీరాబాద్, జూన్ 06(ప్రజా జ్యోతి న్యూస్)
మన గల్లీ – మన బాధ్యత అనే నినాదంతో 27వ వార్డులో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కౌన్సిలర్ నామ స్రవంతి రవి కిరణ్ శనివారం సుభాష్ గంజ్ ప్రాంతంలో ప్రత్యేక అవగాహన






కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇల్లు ఎలాగైతే పరిశుభ్రంగా ఉంటుందో, మన గల్లీలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వార్డులో నివసిస్తున్న ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించేందుకు, ఆమె స్థానిక మహిళలతో కలిసి వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు తమ ఇళ్ల నుంచి వెలువడే చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా, మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలని ఆమె ప్రజలను కోరారు. వార్డులో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి సాధ్యమవుతుందని, అందుకు స్థానికులందరూ సహకరించాలని కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు. కౌన్సిలర్ చేపట్టిన ఈ స్వచ్ఛత కార్యక్రమంలో తాము పూర్తిగా భాగస్వామ్యం అవుతామని, చెత్తను నిర్ణీత వాహనాల్లోనే వేస్తామని స్థానిక మహిళలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం స్థానికులలో పారిశుధ్యం పట్ల కొత్త చైతన్యాన్ని నింపుతోందని, భవిష్యత్తులో కూడా ఇటు వంటి కార్యక్రమాల ద్వారా వార్డును ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతామని కౌన్సిలర్ స్రవంతి పేర్కొన్నారు. కార్యక్రమంలో జవాన్ శ్రీధర్, రిసోర్స్ పర్సన్ లక్ష్మి, స్వయం సహాయక సంఘం సభ్యులు, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి మంత్రి దృష్టికి ప్రజా సమస్యలు

అందోల్, జూన్ 6, (ప్రజాజ్యోతి):
నేరడిగుంట గ్రామ సమగ్ర అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన సందర్భంగా సర్పంచ్ సాయి కిరణ్ ప్రజా జ్యోతిలో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పనతో పాటు పలు ప్రజా అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి, ప్రభుత్వ పరిపాలనా సహకారం అందించాలని కోరగా మంత్రి దామోదర రాజనర్సింహ గ్రామ ప్రజల అవసరాలను శ్రద్ధగా విన్నారని. గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సర్పంచ్ సాయి కిరణ్ తెలిపారు. మంత్రి సానుకూల స్పందన పట్ల సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ హర్షం వ్యక్తం చేసారు.



## బొల్లాకు 14 రోజుల రిమాండ్

మొదటిపేజీ తరువాయి..

నిందితుడిగా ఉన్న బొల్లా బ్రహ్మనాయుడిని సైబరాబాద్ పోలీసులు తమిళనాడులోని కాంచీపురంలో అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్‌కు తీసుకువచ్చి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో భాగంగా స్టేట్‌మెంట్ నమోదు చేసిన అధికారులు, ఆ తర్వాత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. బొల్లా బ్రహ్మనాయుడిని నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువస్తున్నారనే సమాచారం అందడంతో వైసీపీ కార్యకర్తలు, ఆయన అనుచరులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా పోలీస్ స్టేషన్‌లోకి ఎవరినీ అనుమతించ లేదు. దీంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నార్సింగి పోలీస్ స్టేషన్ నుంచి బొల్లా బ్రహ్మనాయుడిని కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉప్పరపల్లి కోర్టుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వాదనలు విన్న కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం చంచల్‌గూడా జైలుకు పంపించారు. గండిపేట భూకబ్జా కేసులో ఇప్పటికే ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. బొల్లా బ్రహ్మనాయుడు అరెస్టుతో మొత్తం అరెస్టుల సంఖ్య ఆరుకు చేరాయి. ఈ కేసులో మరికొంతమందిని కూడా విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భూకబ్జాకు సంబంధించిన పలు కోణాల్లో సైబరాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు. భూముల ఆక్రమణ, పత్రాల వ్యవహారం, సంబంధిత వ్యక్తుల పాత్ర వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా మరిన్ని చర్యలు చేపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. గండిపేట భూకబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడి అరెస్ట్, అనంతరం కోర్టు రిమాండ్ విధించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# గ్రామసభలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై చర్చ

**వర్షాకాలం నేపథ్యంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత**
**ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు**
**గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం**
**మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి**
**అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామసభ**
**ప్రజల సూచనలు, అభిప్రాయాల సేకరణ**

రాయికోడ్ జూన్ 6 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని సింగీతం గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ శ్రావణి



నిరంజన్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణి నిరంజన్ మాట్లాడుతూ.. గ్రామంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి జగదీష్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా గ్రామస్థుల అవసరాలను తెలుసుకొని అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచి వాటి ఫలాలు అందరికీ అందేలా చూడాలని సూచించారు. మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్, మాజీ ఎంపీటీసీ నిరంజన్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాల



మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, ఎంపీఓ అంజలీదేవి, ఎంఈఓ నరసింహులు, స్థానిక ఎస్సై చైతన్య కిరణ్, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ చారి, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను సేకరించారు. గ్రామసభ విజయవంతంగా ముగిసింది.

## అష్టదరిద్రులు అడ్డంపడ్డా

# అభివృద్ధి ఆగదు

మొదటిపేజీ తరువాయి..

అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆర్‌ఆర్‌ఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం మనం చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. మన ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మా సిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, ఆర్‌ఆర్‌ఆర్ వద్దంటూ అడ్డం పడుతున్నారని చెప్పుకొచ్చారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని అడ్డుకుంటోందని ఆగ్రహించారు. గతంలో కావాలని మనం పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారు.. ధర్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. తమ నినాదమని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. ఎంతమంది అడ్డం పడినా అభివృద్ధి పనులు ఆగవని తేల్చిచెప్పారు. సదుపాయాలు ఉంటేనే అంతర్జాతీయ స్థాయి నగరం అవుతుందని తెలిపారు. 'కారు' పూర్తిగా చెడిపోయి కార్ఖానాలో ఉంది. ఎన్ని మరమ్మతులు చేసినా.. చెడిపోయిన ఆ కారు ఇక పనికిరాదు. కేసీఆర్ కుర్చీ వేసుకొని కూర్చొని.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మిస్తానని చెప్పారు. కానీ.. గెలిచిన తర్వాత పట్టించుకోలేదు. మేం అభివృద్ధి చేస్తుంటే.. అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని బీఆర్ఎస్ చెబుతోంది. కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ వద్దని.. ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 500 కంపెనీలు తీసుకురావాలని యత్నిస్తున్నాం. బీఆర్ఎస్ నేతలు దశాబ్దంలోనే శతాబ్దానికి సరిపడా విధ్వంసం చేశారు. తెలంగాణలో పండిన ధాన్యాన్ని కొనలేని మోదీ గద్దె దిగాలి. రాహుల్ గాంధీని ప్రధాని చేసి.. మొత్తం ధాన్యాన్ని కేంద్రంతో కొనిపిస్తా. పాలమూరు– రంగారెడ్డికి జాతీయ హోదా తెస్తా. మెట్రో విస్తరణకు, ఆర్‌ఆర్‌ఆర్‌కు వెంటనే నిధులు తీసుకొస్తా అని సీఎం అన్నారు.

## వైట్ కాలర్ జాబ్స్‌కు బ్లూకలర్ జాబ్స్

# ప్రత్యామ్నాయం



మొదటిపేజీ తరువాయి..

ఫామ్ హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు. అంతేకాకుండా తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు. ఈ కబ్జాలను అరికట్టేందుకే సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో 3 వేలమందితో హైడ్రా ఏర్పాటు చేశాం. ఇవాళ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా.. ఆ కట్టడాలను నేలమట్టం చేస్తున్నాం. డ్రగ్స్ నివారణకు ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్



దేశంలోనే ఉత్తమమైనది. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోందన్నారు. తనను మభ్యపెట్టడం అంత ఈజీ కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరిపాలనలో కామన్ సెన్స్ అనేదే ముఖ్యమని.. కామన్ సెన్స్‌తో సమస్యలు పరిష్కారం చేసేవే ఎక్కువ అని తెలిపారు. తాను కేసీఆర్ మీడియా పీపుల్స్‌ను కూడా మీడియా సమావేశానికి పిలుస్తానన్నారు. వాళ్ళ మైండ్ సెంట్ ఏంటో తెలుసుకుంటానని చెప్పారు. తనకు వేరే ఏ పని లేదని.. 16 నుంచి 18 గంటలు పని చేస్తానన్నారు. తాను ఫుట్‌బాల్ ఆడతానని.. అందుకే మెస్సీని తీసుకువచ్చినట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు మళ్లించాలనేది తన లక్ష్యమని చెప్పారు. తాను కొద్ది మంది జర్నలిస్టులతో రాత్రి సమయంలో మాట్లాడతానని, పాలనపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటా అన్నారు. తనకు వ్యతిరేకంగా వార్తలు రాసినా చూస్తానని, దాని నుంచి కూడా కొంత సమాచారం వస్తుందన్నారు. పేదలు చెరువు పరిసరాలు ఆక్రమించుకున్నారు అంటే అర్థం చేసుకుంటానని.. కానీ పెద్ద వాళ్ళు కూడా చెరువులను ఆక్రమిస్తే ఎట్లా? అని ప్రశ్నించారు. హైడ్రా వచ్చాక.. ఎవరైనా ఇప్పుడు ధైర్యం చేస్తారా అడగండి. చెరువు కబ్జా చేయడానికి ఆలోచన చేస్తారేమో అని నిలదీశారు. ఓ వైపు క్యాస్టిజం వద్దంటం. మరో వైపు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వేరే హాస్టల్స్ పెడుతుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడుతున్న. అందరూ అందులో చదువుకోవాలి. సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ అమలు చేసింది మేమే. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయలేదు. ఓబీసీ జనాభా లెక్కలు కూడా లేవు. తెలంగాణలో ఆ లెక్కలు కూడా తేల్చేశాం. వెనకబాటు తనం, ఆర్థిక పరమైన అంశమే కాదు. విద్యా, సామాజిక అంశాలు. మేము పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నాం. మేము పిల్లని ఇంటి నుంచి స్కూల్ వరకు వాహనాలు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ ఏడాది ప్రభుత్వం స్కూల్స్‌లో లక్ష మంది విద్యార్థుల సంఖ్య పెరిగింది. ట్రాన్స్‌పోర్టేషన్, బ్రేక్ఫాస్ట్, ఏర్పాటు చేస్తున్నాం. మా నాన్న రైతు. అందుకే మేము గోచి కడతాం పంచెలు, దోతీలు కూడా కడతాం. మా ఆహార్యం అలాగే ఉంటుంది. ఫ్రెండ్లీ మ్యాచ్ లాగే.. నా పొరుగు రాష్ట్రాలతో ఉంటా. హైడ్రా లాంటి ఆలోచన అన్ని రాష్ట్రాలకు అవసరం లేదు. మెట్రో పాలిటన్ సిటీలకు అవసరం. మహిళా రిజర్వేషన్‌కి మేం హక్కుదారులం. మహిళను రాష్ట్రపతి, ముఖ్యమంత్రులను చేసింది మేమే. సోనియా గాంధీ మహిళలకు రిజర్వేషన్ కోసం ప్రయత్నం చేశారు. మోడీ పొలిటికల్ ఫార్ములా వాడుతున్నారు. మేము నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్‌లకు వ్యతిరేకం కాదు. మోడీ చేస్తున్న ఆలోచనకి వ్యతిరేకం. తెలంగాణ, కర్ణాటకలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారు. కానీ కేంద్ర కేబినెట్‌లో ప్రధాన కేంద్ర మంత్రి పదవులు లేవు. ఢిల్లీలో దక్షణాది ఎంపీలు సెకండ్ గ్రేడ్ పీపుల్స్ లాగా చూడొద్దు అంటున్నాం.' అని సీఎం వ్యాఖ్యానించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన బిజెపి

మొదటిపేజీ తరువాయి..

విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎం తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఓ సమావేశం శనివారం సిపిఎం కార్యాలయంలో జువ్వల రాంబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధి గా పాల్గొన్న వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, పేదలు మరియు మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుందని, కోట్లాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరుస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని, వివిధ ప్రవేశ, ఉద్యోగ పరీక్షల్లో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు పరీక్షా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీశాయని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాలపాటు శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి విస్తృత ఐక్య పోరాటాలు అవసరమని అన్నారు. ప్రజల జీవన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ప్రజల అసలు సమస్యలైన ఉపాధి, విద్య, వైద్యం, ధరల నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్ మాట్లాడుతూ ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 9న నిర్వహించే నిరసన కార్యక్రమాలలో ప్రజలు, యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్రా పేపర్ లిమిటెడ్ కడియం యూనిట్ లో యాజమాన్యం నిరంకుశ వైఖరి కారణంగా 1200 మంది పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని కోరారు. సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పవన్, పి తులసి, జిల్లా కమిటీ సభ్యులు సుందర బాబు, పూర్ణిమ రాజ్, ఎస్ ఎస్ మూర్తి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెడుతున్న రేవంత్

**భూదందాలో సిఎం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ప్రముఖులు**
**తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు**

హైదరాబాద్,జూన్6(ప్రజాజ్యోతి): రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో చురుకుగా ఉన్నారని



ఆరోపించారు. అయితే ఈ ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా.. పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర సవాళ్లతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు. తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్‌కు మద్దతు ఇస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు. పవన్ కల్యాణ్ 10 ఎకరాలు శిఖం భూమిని కొనుగోలు చేశారని.. కోడికుంట సర్వే నంబర్ 706లో శిఖం భూమి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అనేక తప్పులు జరిగాయని.. ఆ భూమిని పవన్ తిరిగి ఇచ్చేయాలన్నారు. శిఖం భూమిలో వేసిన కంచెను పవన్ తొలగించాలని కవిత డిమాండ్ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967